

ఆదిలక్ష్మిగా అమ్మవారి దర్శనం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారు ఆదిలక్ష్మి అలంకరణలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి. తొలిరోజు లక్ష కుంకుమార్చన సేవ నిర్వహించారు. బెంగళూరుకు చెందిన తాడేపల్లి గోవింద ప్రవీణ్ బుక్కా, వాణి దంపతులు రూ.35 వేలు జమ జేసి అలంకరణ సామగ్రి సమకూర్చారు. పట్టు చీరలను లక్కీషాపింగ్‌మాల్, సౌత్‌ఇండియా షాపింగ్ మాల్ సమకూర్చాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు అమ్మవారు అలంకరణలో దర్శనమిచ్చారు. శుక్రవారం ధనలక్ష్మి రూపంలో కనిపించనున్నారు.

డిమాండ్లు నెరవేర్చే పరిస్థితి లేదు : ఉక్కు సీఎండీ

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : ఇంటి అద్దెలు చెల్లించాలని, విద్యుత్తు ఛార్జీలు తగ్గించాలని ఉక్కు ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం ఈడీ(వర్క్స్) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఉక్కు సీఎండీ ఎ.కె.సక్సేనాను కలిసి వివరించారు. స్పందించిన సీఎండీ మాట్లాడుతూ... ఈ నెలలో ఉక్కు కర్మాగారం వివిధ బిల్లుల రూపంలో సుమారు రూ.2 వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. మెరుగైన ఉత్పత్తి సాధించి, లాభాలు వస్తే... తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అప్పటివరకు ఎలాంటి ఆందోళనలు చేయొద్దని స్పష్టం చేయడంతో ఉద్యోగులు వెనుదిరిగారు. సీఎండీని కలిసిన వారిలో కార్మిక సంఘం నాయకులు డి.ఆదినారాయణ, ఎం.రాజశేఖర్, ఎన్.రామచంద్రరావు, జె.అయోధ్యరామ్, యు.రామస్వామి, జి.గణపతిరెడ్డి, వి.శ్రీనివాసరావు, పి.వి.రమణమూర్తి పాల్గొన్నారు.



ఈడీ(వర్క్స్) కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉక్కు ఉద్యోగులు

5, 6 తేదీల్లో పాసు కౌంటర్లు పని చేయవు

కార్పొరేషన్,న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు పాసు కౌంటర్లనుఈ నెల 5, 6 తేదీల్లో నిలిపివేస్తున్నట్లు ఆర్ఎం అప్పలరాజు తెలిపారు. పాసులు మంజూరు చేసే వెబ్‌సైట్ ఆధునికీకరణ పనుల అనంతరం తిరిగి 7వ తేదీ నుంచి మళ్లీ కౌంటర్లు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఒక వైపే చూస్తాం.. నచ్చినట్టు చేస్తాం!!

★ వైకాపా నేతలకు అనుకూలంగా యంత్రాంగం?
★ భీమిలి తీరంలో అక్రమాలపై కంటితుడుపు చర్యలు
★ కాంక్రీట్ నిర్మాణాలను విస్మరించిన వైనం

ఈనాడు-విశాఖపట్నం

భీమిలి తీరంలో వైకాపా నేత విధ్వంసంపై హైకోర్టు స్పందించి సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధమైన, అనుమతుల్లేని కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినా జీవీఎంసీ అధికారుల్లో మాత్రం మార్పు రాలేదు. ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి చెందిన స్థలంలో కాంక్రీట్ కట్టడాలను అరకొరగా కూల్చి పట్టణ ప్రణాళిక విభాగం చేతులు దులిపేసుకుంది. ప్రభుత్వం మారినా కొందరు అధికారుల్లో స్వామి భక్తి ఇంకా అలాగే ఉందనే విమర్శలొస్తున్నాయి.

పూర్తిస్థాయిలో తొలగించకుండా: భీమిలిలో నేహారెడ్డికి చెందిన 'అవ్యాన్ ఎల్‌ఎల్‌పీ' నిర్మించిన అనధికార ప్రహరీ నిర్మాణాన్ని తొలుత జీవీఎంసీ అధికారులు గత నెల 4న కూల్చారు. అప్పటికే ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన కార్పొరేటర్ మూర్తియాదవ్... అరకొర కూల్చివేతలపై ఫొటోలను కోర్టుకు సమర్పించారు. దీంతో 21న తీరంలోని కాంక్రీట్ కట్టడాలను పునాదులతో సహా తొలగించారు. అలాగే స్థలం చుట్టూ కొత్తగా నిర్మించిన రక్షణ గోడలను పడగొట్టారు. విచిత్రమేమంటే రెండుసార్లు కూల్చివేతలకు వెళ్లినా.. పూర్తిస్థాయిలో తొలగింపు చర్యలు తీసుకోలేదు. తీరాన్ని ఆనుకుని కూల్చిన కట్టడానికి 20 అడుగుల దూరంలోనే మరో రక్షణ గోడ పునాదితో సహా దర్శనమిస్తోంది. ఈ నిర్మాణాన్ని అధికారులు వదిలేయడం విమర్శలకు దారి తీసింది. తొలగింపు పేరుతో ఎంతో హడావుడి చేసిన అధికారులు ఎందుకు దీనిని వదిలేశారనే అనుమానాలు రేగుతున్నాయి.



తీరంలో తొలగించని కాంక్రీటు నిర్మాణం ఇదే

రికార్డులు సరిగా లేవా?: భీమిలి తీరంలో నేహారెడ్డి స్థలానికి సంబంధించి రికార్డులు సరిగాలేని కారణంగా ఆస్తి పన్ను బదలాయింపు జరగలేదని తెలుస్తోంది. ఈ కారణంగానే పాత యాజమాన్య సంస్థ పేరుపైనే ఆస్తి పన్ను కొనసాగుతోంది. అందులో నిర్మించి ఉన్న పాత భవనానికి సైతం నిర్మాణ అనుమతుల్లేవన్న విమర్శలున్నాయి. దీనిపై కూటమి నాయకులు ఆరా తీస్తున్నారు. నేహారెడ్డి స్థలంలో కూల్చిన నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఎంపీ విజయ సాయిరెడ్డి గత నెల 29న స్వయంగా ఫోన్‌లో తీసినట్లు చర్చ కూడా సాగుతోంది.

కూల్చివేతపై నివేదిక: భీమిలి తీరంలో నిబంధనల ఉల్లంఘనపై మొదటి నుంచి తీసుకున్న చర్యలపై నివేదికలివ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల క్రితం న్యాయస్థానానికి నివేదికలిస్తూ 'నోటీసులో పేర్కొన్న అనుమతులకు సంబంధించి ఎలాంటి పత్రాలను అవ్యాన్ ప్రతినిధులు సమర్పించ లేదు. ఎలాంటి వివరణ ఇవ్వని కారణంగా తీరంలో నిర్మించిన ప్రహరీని కూల్చివేశాం. కూల్చివేతలకు ఖర్చైన రూ.92,500 అవ్యాన్ ఎల్‌ఎల్‌పీ నుంచి తిరిగి రాబట్టేందుకు ఏడు రోజులు గడువు ఇచ్చాం. అక్కడే పక్కన ఉన్న చాకిరేవు గెడ్డపై నిర్మించిన ఇనుప వంతెనకు సైతం అనుమతుల్లేకపోవడంతో కూల్చాం' అని పేర్కొన్నారు.

దసరాకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు



కార్పొరేషన్, న్యూస్‌టుడే: దసరా సందర్భంగా విశాఖ నగరం నుంచి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు ఆర్ఎం అప్పలరాజు తెలిపారు. శుక్రవారం నుంచి అక్టోబర్ 20 వరకు 250 బస్సులు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. విజయవాడకు 60 బస్సులు.. హైదరాబాద్‌కు 37.. శ్రీకాకుళం, రాజాం, పాలకొండ, పార్వతీపురం, సోంపేట, బొబ్బిలి, పలాసకు 100 బస్సులు.. అమలాపురం, భీమవరం 3, రాజమండ్రి 25, కాకినాడ 25 బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. రిజర్వేషన్ కోసం ఆన్‌లైన్‌లో www.apsrtconline.in ను సంప్రదించాలని, ద్వారకా బస్ స్టేషన్, ఏజెంట్ల వద్ద టికెట్లు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రయాణంలో రాను, పోను ఒకేసారి రిజర్వేషన్ చేయించుకుంటే 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులు సైతం సాధారణ ఛార్జీలకే అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

'ప్రైవేటు'లో భారీగా: దసరా ముందు హైదరాబాద్ నుంచి విశాఖకు రూ.2,500 నుంచి రూ.3 వేలు వరకు.. విజయవాడ నుంచి విశాఖకు రూ.1500 నుంచి రూ.2 వేలు వరకు వసూలు చేసేలా కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. దసరా తరువాత తిరుగు ప్రయాణంలో విశాఖ నుంచి హైదరాబాద్‌కు రూ.2480 నుంచి రూ.3,900 వరకు.. విజయవాడకు రూ.1400 నుంచి రూ.1800 వరకు ఛార్జీలు నిర్ణయించారు.

వైకాపాతో అంటకాగిన వారికే బదిలీల్లో అందలం

అవినీతి ఆరోపణలున్నా ఫలించిన పైరవీలు



ఈనాడు-విశాఖపట్నం, ఉషోదయ కాలనీ-న్యూస్‌టుడే

ఉమ్మడి విశాఖ ఆబ్కారీ శాఖలో ఇటీవల జరిగిన బదిలీలు నివ్వెరపరుస్తున్నాయి కొందరు రాజకీయంగా చక్రం తిప్పి తమకు నచ్చిన స్థానాల్లోకి వచ్చేశారు. గత ప్రభుత్వంలో వైకాపా పెద్దలను ప్రసన్నం చేసుకుని, అడుగులకు మడుగులొత్తి అంటకాగిన అధికారుల్లో కొందరికి కీలక స్థానాలు కేటాయించడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఈ పరిణామాలపై కూటమి నేతలు అవాక్కవుతున్నారు.

★ గత నెల 28వ తేదీ రాత్రి ఓ సీఐకి విశాఖ జిల్లాలో పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులొచ్చాయి. అయితే...బాధ్యతలు తీసుకునే లోపే అనకాపల్లి జిల్లాకు బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పని చేస్తున్న ఓ అధికారి ఈ సీఐ స్థానంలోకి వచ్చారు. ఈ బదిలీ తీవ్ర చర్చనీయాంశమయింది. శ్రీకాకుళం నుంచి వచ్చిన అధికారిపై తీవ్ర అవినీతి ఆరోపణలున్నాయి. గతంలో ప్రభుత్వ మద్యం దుకాణంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారనే అభియోగంపై అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతోపాటు అనేక ఆరోపణలున్నాయి.

★ మహారాణిపేట స్టేషన్ కోసం ప్రయత్నాలు చేయగా...కొందరు నేతలు తిరస్కరించినట్లు సమాచారం. ఓ నేత సాయంతో అమరావతి స్థాయిలో చక్రం తిప్పి మళ్లీ నగరంలోనే మరో స్టేషన్‌కు వచ్చారనే విమర్శలొస్తున్నాయి.

★ విజయనగరం జిల్లాకు చెందిన వైకాపా కీలక నేత అండతో ఓ అధికారి ఎన్నికల సమయంలో జీవీఎంసీ పరిధిలోకి వచ్చారు. విధులు మానేసి సదరు నేత ప్రచారానికే పెద్దపీట వేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి. తను చూస్తున్న శాఖలోని సిబ్బందిని తీసుకెళ్లి తూర్పు నియోజకవర్గంలో ప్రచారం కూడా చేయించారు. కూటమి అధికారంలోకి రాగానే మాతృ సంస్థ ఎక్సైజ్‌కు వెళ్లారు. ప్రస్తుత బదిలీల్లో ఆయనకు అనకాపల్లి జిల్లాలోని ఓ నియోజకవర్గ కేంద్రంలో పోస్టింగ్ ఇచ్చారు. అంతేనా ఆయన బంధువైన ఓ మహిళా అధికారికి సైతం కీలక స్థానమే దక్కింది.

» రాష్ట్ర స్థాయిలో వైకాపా కీలక నేత శిష్యుడిగా ముద్ర వేసుకున్న ఓ అధికారి గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ నుంచి డిప్యుటేషన్‌పై వెళ్లిపోయారు. మళ్లీ ఎక్సైజ్ శాఖలోకి రాగా ప్రస్తుత బదిలీల్లో మేనేజర్ స్థాయి స్థానం కేటాయించడం గమనార్హం.


» ఆబ్కారీశాఖలో ఓ ఉన్నతాధికారికి శిష్యురాలిగా ప్రచారం సాగుతున్న ఓ మహిళా ఎస్సైకు మద్దతుగా గట్టిగా సిఫార్సులు రావడంతో ముఖ్య స్థానమే కేటాయించారు.

» వీరితో పాటు పలువురు అధికారులు గత ప్రభుత్వ హయాంలో వైకాపాకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. ఎక్కడికక్కడ గట్టి సిఫార్సులతో అనుకున్న స్థానాలే పొందారు.

మరో హామీ అమలు దిశగా!

★ ఉచిత వంట గ్యాస్ పంపిణీపై ప్రభుత్వం కసరత్తు
★ మార్గదర్శకాలకు యంత్రాంగం ఎదురుచూపులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీకి పౌరసరఫరాల శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. మార్గదర్శకాలు ఇంకా రానప్పటికీ గ్యాస్ కనెక్షన్ల వివరాలు, ఇతరత్రా సమాచారాన్ని సేకరించి సిద్ధం చేసుకుంటున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా ఈ పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. తెలుపు రేషను కార్డు ఉన్న వారందరికీ ఉచితంగా ఇస్తారా? లేదా దీపం కనెక్షన్లు, ఉజ్వల కనెక్షన్లు ఉన్న వారికే ఉచితాన్ని పరిమితం చేస్తారా అనే విషయమై ఇంకా స్పష్టత రాలేదు. అది తేలితే కానీ...జిల్లాలో ఎంతమందికి ఉచిత సిలిండర్లు ఇస్తారో తెలుస్తుంది. జిల్లాలో వంట గ్యాస్ సరఫరా డీలర్లు 55 మంది ఉన్నారు. వీరిలో అయిదుగురు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారు. విశాఖ జిల్లాలో వివిధ పద్దుల కింద 9,05,661 వంటగ్యాస్ కనెక్షన్లున్నాయి. మరోవారం రోజుల్లో పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



రైల్వేస్టేషన్ వద్ద బస్సెక్కడం... సాహసమే!!





రోడ్డు మధ్యలో ఇలా..

విశాఖపట్నం రైల్వేస్టేషన్ వద్ద బస్సెక్కాలంటే చాలా అడ్డంకులు దాటుకొని వెళ్లాలి. పెద్ద సంఖ్యలో అడ్డదిడ్డంగా నిలిపేస్తున్న ఆటోలతో...అలా ఉంటుంది పరిస్థితి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఇదే తంతు. బస్‌స్టాప్‌లోకి బస్సులు వచ్చేందుకు దారి కూడా లేకుండా ఆటోలను అడ్డుగా పెట్టేస్తున్నారు(చిత్రాల్లో). అసలు ఏ బస్సు వస్తుందో...అది బస్‌స్టాప్‌లోకి వస్తుందో, రాదో అని కంగారుపడే ప్రయాణికులు...నడిరోడ్డుపై ఆగిన బస్సుల వద్దకు సామగ్రి, కుటుంబ సభ్యులతో పరుగు తీయాల్సి వస్తోంది. ఈ క్రమంలో వృద్ధులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఆర్టీసీ సిబ్బంది, పోలీసులు అక్కడే ఉంటున్నా ఏ మాత్రం క్రమబద్ధీకరించడం లేదు. -ఈనాడు, విశాఖపట్నం



నేటి నుంచి పేగుపూత వ్యాధులపై జాతీయ సదస్సు



మాట్లాడుతున్న కేజీహెచ్ ఉదరకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ఎల్ఆర్ఎస్ గిరినాథ్, చిత్రంలో సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి ఆచంట చలపతిరావు, వంశీయాదవ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పేగుపూత వ్యాధుల (ఐడీబీ)పై జాతీయ సదస్సును ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు విశాఖ కేంద్రంగా వైజాగ్ గట్ క్లబ్ అసోసియేషన్, ఆంధ్ర వైద్య కళాశాల ఉదరకోశ వ్యాధుల వైద్య విభాగం సంయుక్తంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సదస్సు కార్యనిర్వాహక ఛైర్మన్, కేజీహెచ్ ఉదరకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ఎల్.ఆర్.ఎస్. గిరినాథ్ గురువారం కేజీహెచ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. దేశ నలుమూలల నుంచి దాదాపు 600 మంది వైద్య నిపుణులు హాజరుకానున్నట్లు తెలిపారు. జీవనశైలిలో మార్పులు, తీసుకొనే ఆహారంలో నాణ్యతా లోపాలు వంటి కారణాల వల్ల పేగుపూత వ్యాధులు అధికంగా వస్తున్నాయని.. కడుపులో మంట, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఎంట్రోస్కోపీ కపుల్స్ అండ్ బెలూన్ పద్ధతిపై ప్రత్యేకంగా కార్యశాల నిర్వహిస్తామన్నారు. శుక్రవారం రాత్రి నగరంలోని బీచ్ రోడ్డులో ఉన్న ఒక హోటల్లో జాతీయ సదస్సు ఆరంభమవుతుందని పేర్కొన్నారు. సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఆచంట చలపతిరావు, కోశాధికారి డాక్టర్ వంశీయాదవ్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, గంజాయిపై ఉక్కుపాదం మోపాలి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : మాదకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ విషయంలో పోలీసు సిబ్బంది తమ నైపుణ్యాలను మరింతగా మెరుగుపరచుకోవాలని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశించారు. గురువారం న్యూదిల్లీకి చెందిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ)తో పోలీసు అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్‌సీబీ అధికారులు 5 డ్రగ్ డిటెక్షన్ (మాదక ద్రవ్యాలను గుర్తించే) కిట్లు అందించారన్నారు. త్వరలో ప్రతి స్టేషన్‌కు ఒక కిట్‌ను అందజేస్తామన్నారు. ఆరు నెలల తర్వాత ఈ కిట్లకు కాలం చెల్లుతుందన్నారు. తర్వాత కొత్తవి అందజేస్తామన్నారు. ఎన్‌సీబీ, విశాఖ పోలీసులు కలిసి మాదకద్రవ్యాలు, గంజాయి వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలు స్టేషన్లలో సిబ్బందికి కూడా చెప్పాలన్నారు. పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ఏయూలో డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఉపకులపతి ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది కాల వ్యవధిలో నటన, దర్శకత్వం, లలిత సంగీతం, శాస్త్రీయ సంగీతం, కర్ణాటక సంగీతం, తాళ వాయిద్యం, యోగా, ఫ్రెంచ్, జర్మన్, జపనీస్, స్పానిష్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తికలిగిన వారు ఈనెల 21లోగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. 23న కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. వివరాలకు www.audoa.andhrauniversity.edu.in వెబ్‌సైట్ పరిశీలించాలని కోరారు.

వ్యాపార అంచనాలతో ముందుకు!

మద్యం దుకాణాలకు దరఖాస్తులు ప్రారంభం

మాధవధార, న్యూస్‌టుడే

విశాఖ జిల్లాలో ప్రభుత్వ మద్యం దుకాణాల కోసం ఆన్‌లైన్ ద్వారా 24 దరఖాస్తులు వచ్చినట్లుగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఈఎస్) కె.ప్రసాద్ తెలియజేశారు. జిల్లాలో మొత్తం 155 దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటి, రెండు రోజులు సాంకేతిక, అమావాస్య కారణాలతో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గురువారం నుంచి మంచి రోజులు కావడంతో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రీడ్ విధానంలో దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించారు. ఇంకా ఆరు రోజులు సమయం ఉండటంతో అనుకున్న దానికంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశముందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

స్టేషన్ల వారీగా దరఖాస్తుల స్వీకరణ: జిల్లాలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్ల వారీగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. విశాఖ నగరంలో మహారాణిపేట, సీతమ్మధార, గోపాలపట్నం, గాజువాక, పెందుర్తి, భీమిలి.. ఇలా ఆరు ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. దరఖాస్తు చేసే వ్యక్తి చిరునామా ప్రకారం ఏ స్టేషన్ పరిధిలో ఉంటే ఆ స్టేషన్లలో దరఖాస్తును సమర్పించాలి. ఈ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, దరఖాస్తులను సేకరించేందుకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు.



మురళీనగర్‌లో ఉన్న గోపాలపట్నం ఎక్సైజ్‌స్టేషన్

ఎక్కడ ఎంత వ్యాపారం జరగవచ్చో తెలుసుకుని..: నగరంలో మొత్తం 155 దుకాణాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇందులో జీవీఎంసీ పరిధిలో 136 దుకాణాలు ఉండగా, 19 విశాఖ రూరల్‌లో ఉన్నాయి. మద్యం దుకాణ అనుమతి దరఖాస్తు రుసుము రూ.2 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తు రుసుము పెద్ద మొత్తం కావడంతో దరఖాస్తుదారులు అన్ని విధాలుగా ఆలోచిస్తున్నారు. విశాఖ నగరంలో ముగ్గురు, నలుగురు కలిసి భాగస్వామ్య ఒప్పందంతో దరఖాస్తు చేసుకుంటున్నట్లుగా సమాచారం. మద్యం అమ్మకాలు ఎక్కడ ఎక్కువగా జరుగుతాయో.. అక్కడ దుకాణ అనుమతికి దరఖాస్తు చేసుకునే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో వివరాలను తెలుసుకుంటున్నారు. రోజువారీ వ్యాపారం, లాభాలను అంచనా వేసుకుంటున్నారు. ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్లలోని దుకాణాల్లో అమ్మకాలు నిత్యం రూ.లక్షల్లో ఉండటంతో వాటి పైనే అధిక శాతం మంది దృష్టి సారిస్తున్నారు. మరో వైపు మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు సిండికేట్లు పార్టీలకు అతీతంగా పావులు కదుపుతున్నారు. వివిధ స్థాయిల్లో నాయకులతో తెరవెనుక మంత్రాంగాలు జోరందుకున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ మయూర్ అశోక్

టమోటా, ఉల్లి ధరల నియంత్రణపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: బహిరంగ మార్కెట్‌లో రోజురోజుకీ పెరుగుతున్న టమోటా, ఉల్లిపాయల ధరలను నియంత్రించడంతో పాటు వినియోగదారుల అవసరాల మేరకు నిల్వలను అందుబాటులో ఉంచాలని జిల్లా సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధరల నియంత్రణ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ మార్కెట్ స్థితిగతులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. రైతుబజార్లు, బయట మార్కెట్లలో ధరల వివరాలను సేకరించాలన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఎస్టేట్ అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. సమావేశంలో మార్కెటింగ్ ఏడీ యాసిన్, డీసీఎస్ఓ వి.భాస్కరరావు, ఎస్టేట్ అధికారులు, ధరల నియంత్రణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోడమెట్టపాలెం టోల్‌గేటు వద్ద ఉద్రిక్తత

- వివిధ జిల్లాల నుంచి వందలాదిగా వచ్చిన డ్రైవర్లు
- తమ డ్రైవరును సిబ్బంది కొట్టారని ఆరోపిస్తూ క్యాబిన్లు ధ్వంసం

తగరపువలస,, న్యూస్‌టుడే: విశాఖ-విజయనగరం జిల్లాల సరిహద్దు ప్రాంతంలోని భీమిలి మండలం బోడమెట్టపాలెం వద్ద చిట్టివలస-రాయపూర్ జాతీయ రహదారిపై ఎన్‌హెచ్ఏఐ ఏర్పాటు చేసిన టోల్‌గేటు వద్ద గురువారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టోల్‌గేటు సిబ్బంది తమ డ్రైవరును అకారణంగా కొట్టారంటూ ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, తదితర జిల్లాల నుంచి వచ్చిన దాదాపు రెండు వందల మంది మాక్సీక్యాబ్ డ్రైవర్లు ఆగ్రహంతో టోల్‌గేటు నిర్వాహకులపై రెచ్చిపోయారు. వాట్సాప్ గ్రూపు ద్వారా సమాచారం అందుకున్న వీరంతా ఉదయం 11 గంటల సమయంలో గుంపులుగా టోల్‌గేటు వద్దకు చేరుకున్నారు. అద్దాల క్యాబిన్లను, అందులోని కంప్యూటర్లను, సీసీ కెమెరాలను, ఇతర పర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ హఠాత్పరిణామానికి టోల్‌గేటు వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న విశాఖ ఉత్తర మండల సహాయ పోలీసు కమిషనరు అప్పలరాజు, సమీప స్టేషన్ల సీఐలు బొడ్డేపల్లి సుధాకర్, బాలకృష్ణ, శ్రీధర్, వాసునాయుడు, సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకున్నారు. పోలీసులు వారిని నిలువరించేందుకు ప్రయత్నించినా ఆందోళనకారులు వారిని తోసుకుంటూ తమ డ్రైవరును కొట్టిన వారిని వదలబోమంటూ సిబ్బందిపై దాడికి యత్నించారు. బుధవారం సాయంత్రం తమ మాక్సీక్యాబ్ డ్రైవరు ఎన్.సురేశ్‌పై విధుల్లో ఉన్న టోల్‌గేటు సూపరువైజరు, సహాయ సిబ్బంది దాడి చేసి చంపాలని ప్రయత్నించారని ఆరోపించారు. వారిపైనా, సహకరించిన గ్రామస్థులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోకుంటే రాష్ట్రస్థాయిలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని మాక్సీక్యాబ్ డ్రైవర్ల సంఘం నాయకులు కొండబాబు, సత్యనారాయణ, రెడ్డి, తదితరులు హెచ్చరించారు. ఈ టోల్‌గేటుతో స్థానికంగా ఉన్న డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నందున దీనిని తొలగించాలన్నారు. దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ డ్రైవర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామనడంతో డ్రైవర్లు శాంతించి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఆందోళన విరమించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు చెప్పారు.



టోల్‌గేటు వద్ద ఆందోళన చేస్తున్న వివిధ జిల్లాలకు చెందిన క్యాబ్ డ్రైవర్లు



నిలువరించేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట, ధ్వంసమైన కంప్యూటర్లు, క్యాబిన్

డీఆర్ఎం భద్రతా తనిఖీలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూ.కో రైల్వే వాల్తేర్ డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ గురువారం విజయనగరం-రాయగడ- కోరాపుట్ లైన్‌లో భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఏడీఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తాతో పాటు ఇతర సీనియర్ అధికారులతో కలిసి పార్వతీపురం టౌన్, కోమటిపల్లి, రాయగడ, బలుమస్కా స్టేషన్‌లో ఆయన పర్యటించారు. వీటితో పాటు ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. కోమటిపల్లి, రాయగడ, బలుమస్కా స్టేషన్‌లలో ఈ బృందం ఓవర్ హెడ్ వ్యవస్థలతో పాటు లెవెల్ క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లపై దృష్టి సారించి పరిశీలించారు. ఇంజినీరింగ్, ఆపరేషన్స్, కమర్షియల్, సేఫ్టీ, మెకానికల్, సిగ్నల్ అండ్ టెలికాం, ఎలక్ట్రికల్ ట్రాక్షన్ విభాగాలకు సంబంధించిన అధికారులతో కలిసి భద్రతా ప్రమాణాలు, యార్డు పరిస్థితులపై ఆరా తీశారు. పలు చోట్ల ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.



విజయనగరం-రాయగడ సెక్షన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం సౌరబ్ ప్రసాద్ తదితరులు

5న మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : అక్కినేని శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 5న సినీనటుడు, మాజీ ఎం.పి. ఎం.మురళీమోహన్‌కు డాక్టర్ అక్కినేని స్మారక పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన కిన్నెర ఆర్ట్స్ థియేటర్ కన్వీనర్ కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం ఎంవీపీకాలనీ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చేతుల మీదుగా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా అధినేత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ. శనివారం సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కళాకారులు, కళాభిమానులు పాల్గొనాలని కోరారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి,తదితరులు

నిత్యం 90 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస యోజనలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింతగా పురోగతి కనిపించాలని, రోజుకు 90 చొప్పున పూర్తి చేసి లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన సమావేశంలో ఇళ్ల నిర్మాణాలు, ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్‌ఛార్జులు ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై దృష్టి సారించాలన్నారు. ఎమినిటీస్ కార్యదర్శుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా స్థాయి అధికారులకు సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాస్, ఈఈ రమణమూర్తి, డీఈఈలు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



గృహ నిర్మాణశాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్

జలవనరుల శాఖ ఎస్ఈగా సుగుణాకరరావు



వన్‌టౌన్, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ విశాఖ జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ (ఎస్ఈ)గా శంబంగి సుగుణాకరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈ పోస్టు ఖాళీగా ఉండటంతో జలవనరులశాఖ నార్త్ కోస్టల్ ఇన్‌ఛార్జి సీఈగా పని చేస్తున్న ఆయనను ఎస్ఈగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన గురువారం కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న జలవనరుల శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఈను ఇరిగేషన్ శాఖ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు.

డిబ్రూఘర్ - హుబ్లీ మధ్య ప్రత్యేక రైలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దువ్వాడ మీదుగా డిబ్రూఘర్-హుబ్లీ (05926) మధ్య ప్రత్యేక రైలు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. ఈ నెల 5న శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు డిబ్రూఘర్‌లో బయలుదేరి సోమవారం మధ్యాహ్నం 3.08 గంటలకు దువ్వాడ చేరుకొని అక్కడి నుంచి 3.10కి బయలుదేరి మర్నాడు ఉదయం 9 గంటలకు హుబ్లీకి వెళ్లనున్నట్లు వెల్లడించారు. 10 స్లీపర్, 2 సాధారణ, 2 సాధారణ కమ్ లగేజీ బోగీలతో ఈ రైలు వాల్తేర్ పరిధిలో శ్రీకాకుళం రోడ్, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ మీదుగా ప్రయాణం సాగించనున్నట్లు పేర్కొన్నారు.

26 ఏళ్ల తర్వాత కుటుంబంతో బిశ్వజిత్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ బాంకుర జిల్లా మదన్‌మోహన్‌పూర్ గ్రామానికి చెందిన బిశ్వజిత్ (50) 26 ఏళ్ల తరువాత కుటుంబ సభ్యులను కలుసుకున్నాడు. మూడు నెలల క్రితం నగరంలో ఈఏఎస్‌శర్మ (విశ్రాంత ఐఏఎస్) ఇంటి వద్ద ఆయన పడి ఉండగా జీవీఎంసీ ఆశ్రయ కేంద్రం నిర్వాహకుడు ప్రగడవాసు మానసిక వైద్యశాలలో చేర్పించి వైద్యం చేయించారు. అక్కడి వైద్యుడు డాక్టర్ రాకేష్.. బిశ్వజిత్ కోసం ఆరా తీశారు. అతనిపై మిస్సింగ్ కేసు నమోదై ఉందని తెలుసుకుని, పోలీసుస్టేషన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. గురువారం సోదరుడు బాంగ్శీబదన్ కుటుంబంతో పాటు విశాఖ చేరుకుని బిశ్వజిత్‌ను చూసి ఆశ్చర్యపోయారు. 26 ఏళ్ల క్రితం మానసిక వ్యాధితో బయటకు వచ్చేశాడని.. కళాశాలలో మంచి సైన్సు విద్యార్థిగా బిశ్వజిత్‌కు పేరుందని ఆయన తెలిపారు. అనంతరం స్వగ్రామానికి తీసుకొని వెళ్లిపోయారు.



కుటుంబ సభ్యులతో బిశ్వజిత్ (టీ షర్టు వేసుకున్న వ్యక్తి)

చెత్త పన్ను తొలగింపు హర్షణీయం

సీతంపేట, న్యూస్‌టుడే : ఇళ్లనుంచి వసూలు చేసే చెత్తపన్ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనను వార్వా నివాస్ ఆహ్వానిస్తున్నట్లు వార్వా జనరల్ సెక్రటరీ బి.బి.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 2021లో ప్రతి ఇంటికీ నెలకు రూ.120లు చెత్త సేకరణ ఛార్జీల్ని గత ప్రభుత్వం విధించిందని, ఈ ఛార్జీలను ప్రతి ఏడాది 15శాతం పెంచే ప్రతిపాదన కూడా చేసిందన్నారు. ఆస్తి పన్నులో చెత్త పన్ను కలిసి ఉన్నదని, అదనంగా చెత్త సేకరణ ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమని, రద్దు చేయాలని కోరుతూ వార్వా నివాస్ పెద్ద ఉద్యమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. చెత్త పన్ను రద్దు చేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మత్స్యకారులకు బోటు ఇంజన్ల పంపిణీ



కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, దివీస్ అధికారులు

తగరపువలస, న్యూస్‌టుడే: భీమిలి మండలం చిప్పాడ దివీస్ ల్యాబ్స్ ఆర్థిక సాయంతో పెద నాగమయ్యపాలెం పంచాయతీలోని మత్స్యకారులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం బోటు ఇంజన్లు పంపిణీ చేశారు. రూ.59.40 లక్షల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి దివీస్ సంస్థ 11 ఇంజన్లు అందించినట్లు చెప్పారు. మత్స్యకారులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందన్నారు. పెద్దబోట్ల ఇంజన్లు బిగించడం వల్ల మత్స్య సంపద మరింత అధికంగా లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ జనరల్ మేనేజర్లు ఎంఎస్ఎన్ రావు, కోటేశ్వరరావు, సీఎస్ఆర్ మేనేజరు సురేశ్‌కుమార్ దేవళ్ల, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు తదితర నాయకులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	112	108
లైవ్	134	128
డ్రెస్డ్	194	226
స్కిన్‌లెస్	221	236

ఆరోగ్యశ్రీ పేరిట మోసం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఆరోగ్యశ్రీ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీకు రావాల్సిన డబ్బులు చెల్లించటానికి కొంత మేము పంపించిన లింక్‌ను క్లిక్ చేస్తే నగదు జమ అవుతుందని చెప్పి మోసానికి పాల్పడుతూ డబ్బులు కాజేస్తున్న కొంతమంది వ్యక్తులను విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన సత్యం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నరేంద్ర కొంతమంది వ్యక్తులతో కలిసి దిల్లీ కేంద్రంగా ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 146 మందిని మోసం చేసినట్లు గుర్తించారు. రూ.2.83 లక్షల మేర నష్టపోయినట్లుగా ఫిర్యాదులు అందగా విశాఖ సైబర్ క్రైం పోలీసులు స్పందించి ఈ కేసులో వి.బాలాజీ, పూజల చంద్రశేఖర్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపించారు. ప్రధాన నిందితులను పట్టుకోవాల్సి ఉంది.



మిజోరం గవర్నర్ హరిబాబుతో మాట్లాడుతున్న నాగార్జున, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

మిజోరం గవర్నర్ హరిబాబును కలిసిన అక్కినేని నాగార్జున

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ప్రముఖ సినీ హీరో అక్కినేని నాగార్జున విశాఖలో మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఓ సినిమా చిత్రీకరణలో భాగంగా నాగార్జున విశాఖలోనే ఉంటున్నారు. ఇటీవల హరిబాబు గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుంటున్న విషయం తెలుసుకున్న నాగార్జున గురువారం ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో కలిసి దసపల్లా హిల్స్‌లోని హరిబాబు నివాసానికి వచ్చి పరామర్శించారు. ఆరోగ్యంపై ఆరా తీశారు.

డాక్‌యార్డు రహదారిలో బందోబస్తు



ఒప్పంద కార్మికుల వివరాలు ఆరా తీస్తున్న ట్రాఫిక్ పోలీసులు

సింధియా, న్యూస్‌టుడే : తూర్పునౌకాదళానికి చెందిన విశాఖ నేవల్ డాక్‌యార్డు పరిసరాల్లో గురువారం ఉదయం నుంచే పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్థానిక ప్రధాన రహదారిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెన మూసేసిన నేపథ్యంలో షిప్‌బిల్డింగ్ సెంటర్ (ఎస్‌బీసీ)లోపల ఉన్న వంతెన మీదుగా అనుమతించాలని డాక్‌యార్డు ఉద్యోగులు కోరుతున్నారు. ఇదే అంశంపై రెండు రోజుల కిందట ఉద్యోగులు, వారి కుటుంబీకులు ధర్నాకు దిగారు. ఆ రోజు జరిగిన చర్చల్లో 3వ తేదీన నిర్ణయం చెబుతామని యాజమాన్యం చెప్పడంతో ఉద్యోగులు శాంతించారు. సానుకూల నిర్ణయం చెప్పకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామన్న ఉద్యోగుల హెచ్చరికలతో గురువారం డాక్‌యార్డు గేటు వద్ద, డాక్‌యార్డు గోదాముల వద్ద మల్కాపురం సీఐ ఎస్.విద్యాసాగర్ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల గుర్తింపు కార్డులు పరిశీలించి అనుమతించారు. విజయనగర్ గేటు, కాకతీయ గేటు, పైపులైన్ గేటు వద్ద తనిఖీలు జరిగాయి.

5వ తేదీ తర్వాతే నిర్ణయం: నేవల్ డాక్‌యార్డు ఉద్యోగులకు ఎస్‌బీసీ వంతెన మీదుగా రాకపోకలకు సంబంధించి అనుమతుల విషయం ఈనెల 5వ తేదీ తర్వాతే తేలనుంది. 5న నేవల్ డాక్‌యార్డులోని అన్ని విభాగాల్లో వర్క్స్ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. కార్మిక సంఘాల నాయకులు, యాజమాన్యం ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయ్యారు. అనుమతుల అంశంపై రక్షణ మంత్రిత్వశాఖ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో... నిర్ణయం ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని కార్మికులు భావిస్తున్నారు.

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తిలో..
లక్ష్మీకాంత్
ప్రైస్-1 - దేవర
ప్రైస్-2 - స్వాగ్

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి-2 ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఫీడర్ పరిధిలోని మహిళా ప్రగతి కేంద్రం, వెలంపేట, చిన్నముసిడివాడ ఏరియా, ప్రగతి నగర్, జ్యోతి కాలనీ, సుజాతనగర్ ఫ్యాక్టరీ ప్రాంతం, సాయి ఐటీఐ, పాత పెందుర్తి, ఎల్ఐసీ కాలనీ, పశువుల ఆసుపత్రి ఏరియా, పెందుర్తి హౌసింగ్, రాతిచెరువు ప్రాంతం, తమిళ నాడు మార్కెట్, తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని తెలియజేశారు.

అధునాతన పద్ధతులతో అధిక దిగుబడి

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి సీహెచ్ చంద్రావతి పాల్గొని మాట్లాడారు. రైతులంతా అధునాతన పద్ధతుల్లో వ్యవసాయం చేసి మంచి దిగుబడులు సాధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత గ్రామంలోని వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM
పెందుర్తి : 90598 98721 వేపగుంట: 93472 79909

సమస్య: సబ్బవరం నుంచి అమృతపురం వెళ్లే దారిలో గండివాని ఇళ్ల సమీపంలో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని కాలువ నిర్మించాలి. - జి.శ్రీరాములు, జోడుగుళ్ల
సమాధానం: పంచాయతీ సమావేశంలో పాలకవర్గ సభ్యుల దృష్టికి తీసుకెళ్లి కాలువ నిర్మాణానికి కృషి చేస్తాం. - కె.మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శి సబ్బవరం

చెరువులకు జలకళ..


నిండుకుండలా పైడమ్మబంద


పరవాడ పెద్దచెరువు నిండి దిగువకు ప్రవహిస్తున్న నీరు

పరవాడ, న్యూస్‌టుడే: మేజర్ పంచాయతీ పరవాడలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండలు, గెడ్డవాగుల నుంచి పెద్దఎత్తున వర్షపు నీరు వచ్చి చేరడంతో చెరువుల్లో నీటి నిల్వలు పెరిగి నిండుకుండలను తలపిస్తున్నాయి. ముఖ్యంగా పరవాడ పెద్దచెరువు, పైడమ్మబంద, గొల్లమ్మబంద, సన్యాసి, కోనాం ఊరచెరువులు నిండి నీరు కిందకు ప్రవహిస్తోంది. చెరువుల్లో నీటి నిల్వలు పుష్కలంగా ఉండటం వల్ల భూగర్భ జలమట్టం పెరుగుతోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వరితో పాటు రబీ పంట వరకు ఈ నీరు సరిపోతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలు చెరువుల గట్లు గండ్లు పడినప్పటికీ కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి వాటిని పూడ్చడంతో నీటితో కళకళలాడుతున్నాయి.


కళకళలాడుతున్న ఊరచెరువు

ఒప్పంద కార్మికులకు వేతనాలు చెల్లించండి

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి మండలి సమావేశాన్ని గురువారం ఎంపీపీ బోకం సూర్యకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు శాంతి మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి 2024 సంవత్సరం మొదటి విడతగా రూ.43,500 వచ్చాయన్నారు. ఇటీవల పిడుగులు, వర్షాల కారణంగా విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులు వచ్చి ఆసుపత్రిలో ఫ్యాన్లు మరమ్మతులకు గురయ్యాయన్నారు. వ్యర్థాలను(బయోమెడికల్) ఎప్పటికప్పుడు తరలించాలని దీనికి కావలసిన నీలం, పసుపు, ఎరుపు రంగు సంచులను కొనాల్సి ఉందన్నారు. అదే విధంగా ప్రహరీ గది తలుపులు మరమ్మతులకు గురయ్యాయని, వాటిని బాగు చేయాల్సి ఉందన్నారు. ఒప్పంద కార్మికులు(కంటింజెంట్ వర్కర్స్)కు వేతనాలను వెంటనే చెల్లించాలని కమిటీ అధ్యక్షురాలు సూర్యకుమారి సూచించారు. ఆయా పనులకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో సర్పంచి బండారు మంగ, బైలపూడి గౌరి, యర్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ బోకం సూర్యకుమారి, అధికారులు

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

పరవాడ, న్యూస్‌టుడే: ముత్యాలమ్మపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాల సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని సర్పంచి చింతకాయల సుజాత అన్నారు. స్థానిక సచివాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం, ఎన్టీఆర్ సీఎస్ఆర్, జల జీవన్ మిషన్ నిధులు రూ.1.50 కోట్లు వెచ్చించి ముత్యాలమ్మపాలెం, దిబ్బపాలెం, జాలరిపేట, సమ్మెంగిపాలెం గ్రామాల్లో సీసీరోడ్లు, మంచినీటి కుళాయిలు తదితర 20 రకాల పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి చింతకాయల ముత్యాలు, పంచాయతీ కార్యదర్శి రమేశ్, నాయకులు మైలపల్లి అప్పన్న, చింతకాయల అమ్మోరు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచి సుజాత

44 మద్యం సీసాలు స్వాధీనం

పరవాడ, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ మహిళ నుంచి 44 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ మల్లికార్జునరావు తెలిపారు. పరవాడ చెందిన దేవి తన ఇంటి వద్ద విక్రయించేందుకు మద్యం సీసాలను అక్రమంగా తీసుకుని వెళ్తుండగా పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

మర్యాదపూర్వక కలయిక

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.అంబేడ్కర్‌ను గురువారం జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దారుకు మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. వార్డులోని దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దారును కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఆయన వెంట తెదేపా నేత రౌతు మూర్తి తదితరులు ఉన్నారు.


తహసీల్దారుకు మొక్కను అందజేస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

1330వ రోజుకు ఉక్కు దీక్షలు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో పని చేస్తున్న ఉక్కు యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరి కార్మికులు, కర్మాగారానికి తీరని నష్టం కలిగజేస్తుందని టీఎన్‌టీయూసీ నాయకులు బొడ్డు పైడిరాజు, సిటూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలో కొనసాగుతున్న దీక్షలు గురువారం 1330వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు శిబిరానికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఉక్కు కర్మాగారాన్ని సెయిల్‌లో విలీనం చేసే వరకు కార్మికులు పోరు ఆగదన్నారు. కార్మికులు కె.గంగాధర్, నీలకంఠం, వి.ప్రసాద్, ఆర్.వెంకటరావు పాల్గొన్నారు.

ఉక్కులో బతుకమ్మ సంబరాలు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: ఉక్కునగరంలో నివాసం ఉండే తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సెక్టారు-8లోని మహాత్మా గాంధీ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. దసరా పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.

రోబోటిక్స్ పోటీల్లో ప్రతిభ

పరవాడ, న్యూస్‌టుడే: దిల్లీలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈనెల 2న నిర్వహించిన రోబోటిక్స్ టెక్నాలజీ పోటీల్లో పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కె.శ్రీమహీత్‌రాజ్ ప్రతిభ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సీతాలక్ష్మి గురువారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జూలియా(వియత్నాం) చేతులమీదుగా మహీత్ రాజ్ అవార్డు అందుకున్నాడన్నారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీతాలక్ష్మితో పాటు సీఈవో నిశాంత్, సమన్వయకర్త రామలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు మహీత్‌రాజ్‌ను అభినందించారు.


మహీత్‌రాజ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

వృత్తి విద్యతో మెరుగైన ఉపాధి

పెందుర్తి, న్యూస్‌టుడే: వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చునని జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి(జీసీడీవో) ఖలీసా బేగం అన్నారు. పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వృత్తి విద్య ఇంటర్న్‌షిప్‌ను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆటోమొబైల్ కోర్సుకు సంబంధించి 15 మంది విద్యార్థులు స్థానిక మారుతి సుజుకి ఆటోమొబైల్ సంస్థలో శిక్షణ పొందుతారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాత సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ కో-ఆర్డినేటర్ రవికిరణ్, ప్రధానోపాధ్యాయిని నిర్మలమ్మ, ఒకేషనల్ శిక్షకుడు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జీసీడీవో ఖలీసా బేగం, తదితరులు

అడుగుకో గుంత..


అమృతపురం రహదారిలో..


మొగలిపురంలో రోడ్డులో..

సబ్బవరం మండలంలోని రహదారులు ఎక్కడ చూసినా చెరువులను తలపిస్తున్నాయి. ఆ దారుల్లో ప్రయాణమంటే నానా పాట్లు పడాల్సిందే. లేదంటే గమ్య స్థానానికి చేరుకోవడం కష్టమే. వర్షాకాలంలో ప్రయాణం వాయిదా వేసుకోవాల్సిందే. అమృతపురం, మొగలిపురం గ్రామాల ప్రధాన రహదారుల దుస్థితి ఈ చిత్రాల్లో చూడొచ్చు.
– ఈనాడు, విశాఖపట్నం


వేంకటాద్రి ఘాట్ రోడ్డులోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో..


చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లో రజత కవచం అలంకరణ


ఎస్ఆర్‌పురంలో..


అమ్మవారికి హారతిస్తున్న శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి


బాలాత్రిపురసుందరిగా నాయుడుతోట గాయత్రీ దేవి


మణిపురం భువనేశ్వరీ మాత

బాలాంబికా నమోస్తుతే..

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని జగన్మాత గురువారం బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. నియోజకవర్గంలోని వివిధ ఆలయాలు, సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు భక్తులు భవానీ దీక్షలు స్వీకరించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు జరిపారు. నేతలు అమ్మవార్లను దర్శించుకున్నారు.
– న్యూస్‌టుడే, పెందుర్తి, వేపగుంట, పరవాడ, సబ్బవరం


రాంపురంలో పూజల్లో పాల్గొన్న సర్పంచి శిరీష, జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు తదితరులు


దేవీపురం రాజరాజేశ్వరి


సంతబయలు వద్ద..


గవరజగ్గయ్యపాలెంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు, బండారు అప్పలనాయుడు


పెందుర్తి ప్రశాంతినగర్ కనకదుర్గమ్మ సన్నిధిలో జీవీఎంసీ తెదేపా ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, నాయకులు


తానాంలో మాజీ జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కన్నూరు వెంకటరమణ, నేతలు


శారదాపీఠంలో..


సబ్బవరం దుర్గమాంబ


పరవాడ బొంకులదిబ్బ వీధిలోని అమ్మవారిని దర్శించుకున్న ఎంపీపీ వెంకటపద్మలక్ష్మి దంపతులు, కమిటీ ప్రతినిధులు


వెన్నెలపాలెం హనుమాన్‌కాలనీలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

నిత్యావసరాల ధరలు నియంత్రించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా), సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిటూ) సంయుక్తంగా గురువారం పెందుర్తి రైతుబజార్ వద్ద ధర్నా నిర్వహించాయి. ఆయా సంస్థల పెందుర్తి యూనిట్ నాయకులు బి.రమణి, కె.వెంకటలక్ష్మి, కె.అప్పలనాయుడు, ప్రభుదేవా, ఈశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజా జీవితం దుర్భరమవుతోందన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.



రైతు బజారు ఎదుట ధర్నా చేపడుతున్న ఐద్వా, సిటూ నాయకులు

బోనస్ చెల్లించాలని డిమాండ్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ జేఎన్ ఫార్మాసిటీలోని కార్మికులకు, ఉద్యోగులకు 20 శాతం దసరా బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఫార్మాసిటీ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఫార్మా యాజమాన్యాలు దసరా పండగ సందర్భంగా కార్మికులకు, ఉద్యోగులకు సెప్టెంబరు జీతానికి 20 శాతం కలిపి బోనస్ చెల్లించాలన్నారు. 20 కంటే ఎక్కువ మంది పనిచేసే కంపెనీల్లో 1965 బోనస్ చట్టం ప్రకారం చెల్లించడానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆర్.లక్ష్మణరావు, కె.శ్రీను, రామకృష్ణ, నాగేశ్వరరావు, రాజు, తులసీరావు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సీఐటీయూ ప్రతినిధులు, కార్మికులు

▼ అసంపూర్తి నిర్మాణానికి ఏడేళ్లు..

దర్పణం



ప్రభుత్వం అంగన్‌వాడీ కోసం రూ.10 లక్షలు మంజూరు చేసింది. గుత్తేదారు కొంతమేర భవనం నిర్మించారు. ఈలోగా ప్రభుత్వం మారిపోయింది.

అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది సబ్బవరం మండలం రాయపుర అగ్రహారంలోని అంగన్‌వాడీ భవనం. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో చిన్నారులు, సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 2017లో అప్పటి తెదేపా అనంతరం నిర్మాణాన్ని గాలికొదిలేశారు. ఏడేళ్లు అవుతున్నా నేటికీ పూర్తి చేయలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ప్రజాప్రతినిధులు స్పందించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సబ్బవరం

▼ అడ్డు తొలగించి.. ఆధునికీకరించి..





సబ్బవరంలో రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలు పెరిగి వృక్షాలుగా మారడంతో విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో చేసేది లేక చెట్లను తొలగించి స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. కొన్నిచోట్ల తీగలకు అడ్డొచ్చిన కొమ్మల్ని మాత్రమే కొట్టి తీగలు అమర్చుతున్నారు.
– ఈనాడు, విశాఖపట్నం



రహదారి గుంతలు పూడ్చివేత

స్పందనకు వందనం

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం నుంచి పరవాడ వెళ్లే మార్గంలోని ఈ.భోనంగి ఇండస్ట్రియల్ పార్కు సమీపంలోని తిరుపతి ఫ్యూయల్స్ కంపెనీ వద్ద దెబ్బతిన్న రహదారికి గురువారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. గత కొంతకాలంగా ఇక్కడ రాకాసి గుంతలు ఏర్పడటంతో పాటు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమవడంతో సీఐ ఆర్.మల్లికార్జునరావు స్పందించారు. రాంకీ సహకారంతో గుంతలను పూడ్చివేశారు.


గుంతలను పూడ్చుతున్న దృశ్యం

సినిమాలు
చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్ – సత్యం సుందరం
రాములమ్మ– దేవర
తాత – దక్షిణ, సప్తగిరి– స్వాగ్
వెంకటరాజ్ (ఆనందపురం) – దేవర

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కొమ్మాది, న్యూస్‌టుడే: మారికవలస సబ్‌స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఫీడర్‌పై మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఈఈ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మారికవలస గ్రామం, బోరవానిపాలెం, మారికవలస జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ, డ్రైవర్స్ కాలనీ, జేకే లేఅవుట్, కొత్త పరదేశిపాలెం, పాత పరదేశిపాలెం ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

భీమిలి

ఎండాడ, న్యూస్‌టుడే

సమస్య: ఎండాడ-రుషికొండ మార్గంలో పశువుల సంచారం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – స్థానికులు, ఎండాడ

సమాధానం: రోడ్లపై పశువులు సంచరించకుండా చర్యలు తీసుకుంటాం. – కిషోర్, ఆరోగ్య అధికారి

సమస్య: గొల్లల ఎండాడ-ముబారక్‌కాలనీకి వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగక చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. – గొల్లల ఎండాడ, స్థానికులు

సమాధానం: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – సురేష్, విద్యుత్ ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా
80086 11711, 99122 22247
సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సమస్య: వైఎల్పీ లేఅవుట్(ఎండాడ)లో పదుల సంఖ్యలో కుక్కల సంచారం ఎక్కువగా ఉండడంతో ఆందోళన చెందుతున్నాం. – వైఎల్పీ లేఅవుట్, స్థానికులు

సమాధానం: వీధి కుక్కల నివారణకు చర్యలు చేపడతాం. – కిషోర్, ఆరోగ్య అధికారి

అవీ ఇవీ

■ నేడు ఎమ్మెల్యే గంటా పర్యటన

పద్మనాభం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పద్మనాభం మండలంలో శుక్రవారం పర్యటించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు కోరాడ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. పద్మనాభంలో టీఎన్‌టీ బ్యాంక్ కార్యాలయం ప్రారంభం, రెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు కొరెడ్లి పాపయ్య విగ్రహావిష్కరణ, అనంతరం హౌస్ రోడ్డు, ఆలయ మరమ్మతుల పరిశీలన తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

■ జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక

భీమునిపట్నం, న్యూస్‌టుడే: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ఈనెల 27వ తేదీన విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరగనున్న చెకుముకి సైన్స్ పోటీల్లో పాల్గొనేందుకు భీమిలి సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూలు విద్యార్థులు అర్హత సాధించారు. ఈమేరకు చిట్టివలస బాలుర జెడ్పీ హైస్కూల్లో ఇటీవల జరిగిన మండలస్థాయి పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు చింతపల్లి జశ్వంత్, కడలి నీరజ్, ఎర్రాజీ గురువిష్ణు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానాచార్యులు సిస్టర్ క్రిస్టీజాన్, కరస్పాండెంట్ త్రిసామేరీ తదితరులు అభినందించారు.

■ నూతన చట్టాలపై అవగాహన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ న్యాయవిద్యా విభాగం విద్యార్థులకు ముఖ్యంగా క్రిమినల్ లా సంబంధిత నూతన చట్టాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం పోలీసు శిక్షణ కళాశాలకు చెందిన పోలీసు అధికారి కె.సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గీతం సంబంధిత విభాగం ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ సీహెచ్. లక్ష్మణరావు తదితరులు కూడా మాట్లాడారు. విద్యార్థుల సందేహాల్ని వక్తలు నివృత్తి చేశారు.

■ రాష్ట్ర ఎస్‌జీఎఫ్ టోర్నీకి క్రీడాకారుల ఎంపిక

కొమ్మాది, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ తైక్వాండో టోర్నమెంట్ పోటీలకు అండర్ 14, 17, 19 విభాగాల్లో 13 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా తైక్వాండో అధ్యక్ష, కార్యదర్శులు పి.అచ్యుతరెడ్డి, ఎం.అచ్చింనాయుడు తెలిపారు. మధురవాడలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో క్రీడాకారులు హర్ష, గాయత్రి, సుధీర్, శ్రీకర్, మణికంఠ, ఉదయ్, ఆదిత్య, ధనలక్ష్మి, హాసిని, దీక్షిత్, నిరూప్‌యాదవ్, తేజశ్రీ, రూప బంగారు పతకాలు దక్కించుకున్నారన్నారు. ప్రతిభ కనబర్చిన వీరంతా ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు రైల్వే కోడూరు, తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా వీరిని శిక్షకులు సుకుమార్, జాతీయ రిఫరీ శంకర్, ఎం.సురేష్, యూత్ తైక్వాండో శిక్షకులు హరిహరన్ తదితరులు అభినందించారు.

■ నేడు భీమిలిలో ఉచిత వైద్యశిబిరం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి యంగ్ మెన్ క్రిస్టియన్ అసోసియేషన్(వైఎంసీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలి ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ప్రాంగణంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైఎంసీఏ భీమిలి శాఖ అధ్యక్షుడు కె.ఎస్.ఎం.సుధాకర్ పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య జరిగే ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్నారు. వివిధ విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని భీమిలి పరిసర ప్రాంతీయులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

■ మద్యం విక్రేత అరెస్టు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ డాక్‌యార్డు కాలనీలో అనధికారికంగా బెల్టు దుకాణం నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న మహిళను పీఎంపాలెం పోలీసులు బుధవారం రాత్రి అరెస్టు చేసినట్లు సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. సంబంధిత కాలనీలో మద్యం అమ్మకాలపై ఫిర్యాదు రావడంతో ఎస్సై ఎన్.సునీత సిబ్బందితో కలిసి దాడి చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసి మద్యం సీసాలు స్వాధీనపర్చుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

■ భవన నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలి: సీపీఎం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేసి భవన నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని కోరుతూ భీమిలి కుమ్మరిపాలెం ఇసుక డిపో వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి జోన్ సీపీఎం కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ ఇసుక మాఫియా నుంచి అక్రమ ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకుని నల్లబజారును నిరోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్.అప్పలనాయుడు, ఆర్.నర్సింగరావు, బి.లక్ష్మి, కె.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

■ నాయీబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస నాయీబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రవరపు శంకరరావు, గౌరవాధ్యక్షులుగా గోవాడ సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిప్పాడ కనకరాజు, ఉపాధ్యక్షులుగా శీలారపు శ్రీను, సహాయ కార్యదర్శిగా గోవాడ బాబూరావు, కోశాధికారిగా పట్నాల హేమకిశోర్‌లను ఎన్నుకున్నారు. సీహెచ్.రామకృష్ణ, ఎస్.పైడిరాజు, కె.గురుమూర్తి, సీహెచ్.త్రినాథ్, జి.సూర్యనారాయణలను సలహా మండలి సభ్యులుగానూ, టి.పోతురాజు, మోహన్, డి.సతీశ్‌కుమార్, ఆర్.సూరిబాబు, జి.అనిల్, ఎస్.సూరిబాబు, సీహెచ్.దుర్గాభగవత్‌కుమార్‌లను కార్యవర్గ సభ్యులుగానూ నియమించారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.

అప్పన్న ఆలయంలో శరన్నవరాత్రులు జరిగేనా..?



సింహాచలం, న్యూస్‌టుడే: పాంచరాత్ర ఆగమ విధానంలో రాష్ట్రంలోనే పేరెన్నిక గన్న సింహాచలం దేవస్థానంలో ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై భక్తులకు ఎలాంటి సమాచారం లేకపోవడంతో సందిగ్ధంలో పడ్డారు. ఏటా అప్పన్న దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా నిర్వహించడం ఆనవాయితీ. తొమ్మిది రోజుల పాటు ఆలయ బేడా మండపంలో హంసవాహన వేద పండితులు శ్రీమద్రామాయణ పారాయణం చేస్తారు. ప్రతిరోజు సాయంత్రం ఆలయ బేడామండపంలో అమ్మవార్ల తిరువీధి జరుగుతుంది. మహర్నవమికి అయిదు రోజుల ముందు నుంచి వీరలక్ష్మీ ఆరాధన నిర్వహిస్తారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆయుధ పూజలు సంప్రదాయబద్ధంగా జరుగుతాయి.

★ విజయదశమి సందర్భంగా అప్పన్న స్వామి శ్రీరామావతారంలో సింహగిరిపై నుంచి కొండ దిగువకు తరలివస్తారు. స్వామివారి పూలతోటలో పూజలందుకుని శమీ పూజోత్సవంలో పాల్గొంటారు. అనంతరం అడివివరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరువీధిలో పాల్గొంటారు. ఈ జమ్మివేట ఉత్సవం కోసం భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తారు. సింహగిరి క్షేత్ర పాలకుడు త్రిపురాంతక స్వామి దేవాలయంలో దసరా నవరాత్రులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఉత్సవాలపై కొరవడిన ప్రచారం

ప్రస్తుతం అప్పన్న ఆలయంతో పాటు త్రిపురాంతక స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నదీ లేనిదీ తెలియని పరిస్థితి. ఏటా ఈ ఉత్సవాలకు వారం రోజుల ముందుగానే అధికారులు విస్తృత ప్రచారం కల్పిస్తారు. దూర ప్రాంతాల భక్తులు పూజల్లో పాల్గొనేందుకు, పూలతోటలో స్వామిని దర్శించుకోవడానికి ముందుగానే ప్రణాళిక రూపొందించుకుంటారు. చిన్న ఆలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు విశేష ప్రచారం జరుగుతున్నా.. శతాబ్దాల చరిత్ర కలిగిన అప్పన్న ఆలయంలో అధికారులు ఈ విషయంలో అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల సింహాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన వి.త్రినాథరావు పూర్తిస్థాయిలో పరిపాలనపై దృష్టి సారించకపోవడంతో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. పీఆర్వో అప్పలనాయుడు వద్ద విషయం ప్రస్తావించగా ఈ ఉత్సవాల నిర్వహణపై ఆలయం నుంచి తమకు ఇంకా సమాచారం అందలేదని, అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ సునీల్‌శర్మ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరంజన్, రేష్మ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని కె.గీతాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు కె.అప్పలనాయుడును వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పిల్లా వెంకట్రావు, తెదేపా వార్డు అధ్యక్షుడు పిల్లా నర్సింగరావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ శంకర్, వార్డు కార్యదర్శి కె.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 80 మందికి కొలువులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తోడ్పాటుతో భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన జాబ్‌మేళాలో 80 మందికి కొలువులు లభించాయి. ఇందులో కళాశాల డీసీసీపీ విభాగం అధిపతి జి.రాజేశ్వరి, స్కిల్‌హబ్ అధికారి సి.హెచ్.రాకేష్ దీపక్, కళాశాల ప్రధానాచార్యులు డా.సి.హెచ్.మురళీకృష్ణ ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షలు జరిగాయి. ఈ ఎంపికలకు నాలుగు కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. పదోతరగతి నుంచి డిగ్రీ పైనైన 356 మంది హాజరు కాగా 80 మందిని ఎంపిక చేసి నియామకపత్రాలు అందించారు. ప్లేస్‌మెంట్ అధికారి రమేష్‌నాయుడు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి.అన్నపూర్ణ పాల్గొన్నారు.


వాడవాడలా దసరా ఉత్సవాలు


టైలర్స్ కాలనీ విజయ దుర్గాదేవి ఆలయంలో..


8వ వార్డు పరిధి గొల్లల ఎండాడలో..


గీతం వైద్య కళాశాల ప్రాంగణంలో..


చంద్రంపాలెం జాతర గట్టు వద్ద..


చిప్పాడలో దుర్గాదేవి విగ్రహం


భీమిలి కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో

భీమునిపట్నం, న్యూస్‌టుడే: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం దసరా ఉత్సవాలు వాడవాడలా ఘనంగా ప్రారంభమయ్యాయి. భీమిలి సాగర తిరుమల క్షేత్రంపై వేంచేసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పద్మావతి అమ్మవారిని బాలాత్రిపురసుందరి దేవిగా అలంకరించి సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు.

మధురవాడ, న్యూస్‌టుడే: ఏడోవార్డు టైలర్స్ కాలనీ విజయదుర్గాదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు గురువారం అమ్మవారు విజయదుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమార్చనలు జరిగాయి.

కొమ్మాది, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతరగట్టు దుర్గాలమ్మ ఆలయంలోనూ ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. బాలాత్రిపురసుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ★ గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి ప్రాంగణంలోని శ్రీరాజరాజేశ్వరి దేవి గుడిలో, సాగర్‌నగర్ సమీప దసపల్లా లేఅవుట్ బంగారమ్మ ఆలయంలో ఉత్సవమూర్తుల్ని బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరించి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిపారు.


సాగర్‌నగర్ బంగారమ్మ ఆలయంలో....

తగరపువలస, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ ఆధ్వర్యంలో సంగివలస అమ్మవార్ల ఆలయాల్లో, చిప్పాడ, తాటితూరు తదితర గ్రామాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ★ తగరపువలస విజయదుర్గా ఆలయంలోనూ, మంగమారిపేట వీబీసీ, చినమంగమారిపేట కాలనీల్లో మండపాలు ఏర్పాటు చేసి పూజలు చేశారు.


అడివివరం తొలి పావంచా సమీపంలో..


ఆకట్టుకున్న అప్పన్న స్వామి పుష్పాలంకరణ


విజినిగిరిపాలెంలో ఉమాదేవి అమ్మవారు


పద్మనాభం మండలం కృష్ణాపురంలో..

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే

★ అడివివరం తొలిపావంచా సమీపంలో ఎస్‌వీఎల్ఎన్ యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి పూజలు, హోమాలు ప్రారంభించారు. భారీ మండపం వద్ద అప్పన్న స్వామి పుష్పాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ★ అడివివరం గోశాల ఆయిల్ మిల్ సమీప గణేశ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సంఘం అధ్యక్షుడు, మాజీ ట్రస్టీ గంట్ల శ్రీనుబాబు పూజల్లో పాల్గొన్నారు. ★ 98వ వార్డు విజినిగిరిపాలెంలోని ఉమాచంద్రమౌళీశ్వర స్వామి, గోశాల లేఅవుట్‌లోని గ్రామ దేవతల ఆలయాల్లో దేవీ నవరాత్రులు ప్రారంభమయ్యాయి. అమ్మవారు బాలాత్రిపుర సుందరిగా పూజలందుకున్నారు. పలు ఆలయాలు, సంఘాల ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు వేదమంత్రాల నడుమ కలశ స్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపనలు చేసి జగన్మాత పూజలకు శ్రీకారం చుట్టారు. తొలిరోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి అవతారంలో భక్తుల పూజలందుకున్నారు.

పద్మనాభం, ఎండాడ, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపల్లి, కృష్ణాపురం, చిన్నాపురం కూడలి తదితర ప్రాంతాల్లో అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ★ 8వ వార్డు పరిధి గొల్లల ఎండాడ, తదితర ప్రాంతాల్లోనూ ఈ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవార్లను విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన


ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారమై సింహగిరిపై వెలుగొందుతున్న సింహాద్రి అప్పన్న స్వామికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, బాలభోగం సేవలు జరిపారు. దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. బంగారు సంపెంగ పుష్పాలతో దేవతామూర్తులకు అష్టోత్తర శతనామార్చన జరిపారు. అనంతరం అదే వేదికపై స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు భక్తులను వేదమంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు, శేషవస్త్రాలు అందజేశారు.

దివ్యాంగుల ఐటీఐలో వసతులు కల్పించాలి


విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న గొండు సీతారాం

కొమ్మాది, న్యూస్‌టుడే: ఏపీ విభిన్న ప్రతిభావంతుల ఐటీఐ (బక్కన్నపాలెం)లో విద్యార్థులకు సరైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం వహించవద్దని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. సంబంధిత ఐటీఐ కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం, సౌకర్యాలు కల్పించకుంటే కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని నిర్వాహకులకు తెలియజేశారు. దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ ఇక నుంచి విద్యార్థులకు రిజిస్టర్ నమోదు చేసి వాటి ద్వారా ప్రతి నెలా సమస్యలు తెలుసుకుంటామన్నారు. తల్లిదండ్రులతో కమిటీ సైతం ఏర్పాటు చేస్తామన్నారు. బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జేసీ ఆకస్మిక తనిఖీ: దివ్యాంగుల ఐటీఐలో వెలుగు చూసిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు జేసీ మయూర్ అశోక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను కలిసి సమస్యలపై ఆరా తీశారు. సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని లేదంటే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కేంద్రంలో పారా స్టేడియం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. చినగదిలి రూరల్ తహసీల్దార్ పాల్‌కిరణ్, ఆర్ఐ కిషోర్, స్థానిక వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

కొమ్మాది, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు వైద్య బృందంతో కలిసి గురువారం మారికవలస గాయత్రీ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ స్కానింగ్ రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్‌లో నమోదు తదితర ప్రక్రియలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. 5 శాతం ఉచిత స్కానింగ్‌కు రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. గర్భస్త పిండ నిర్ధారణ నేరమని తెలిపే బోర్డులు స్కానింగ్ కేంద్రం లోపల, బయట నిర్దేశిత పరిమాణంలో తప్పక ప్రదర్శించాలన్నారు. డాక్టర్ బి.ఉమావతి, డీపీఎంవో బి.నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

పద్మనాభం, న్యూస్‌టుడే: చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో గురువారం పాండ్రంగి, రేవిడి గ్రామాల్లో మీకు తెలుసా కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్, లైంగిక వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు సి.ఎల్.డబ్ల్యూ ఎం.జ్యోతి పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామాల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఎక్కువ మంది హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించుకునే విధంగా ప్రజలను చైతన్యపర్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. పలువురు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'..

పద్మనాభం, న్యూస్‌టుడే: రానున్న రబీ సీజన్‌లో రైతులు రాగి పంట సాగుపై దృష్టి సారించాలని భీమిలి వ్యవసాయ శాఖ ఏడీఏ బి.విజయ్‌ప్రసాద్ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం, రెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ రాగుల విత్తనాలు ప్రభుత్వం రాయితీపై అందిస్తున్నందున రైతులు ఈ పంట సాగు చేపట్టాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి ఎం.వి.ఎస్.చలం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం తొలగింపు


పెద మంగమారిపేట తొట్లకొండ వద్ద..

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ నాల్గోవార్డు పెద మంగమారిపేట తొట్లకొండ వద్ద అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని రెవెన్యూ అధికారులు గురువారం తొలగించారు. తహసీల్దారు రామారావు ఆదేశాల మేరకు వీఆర్వో, సిబ్బంది అక్కడికి చేరుకుని పొక్లెయిన్‌తో కట్టడాలను కూల్చారు. ఇక్కడ సుమారు ఆరు సెంట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు గుర్తించామని అధికారులు చెప్పారు. చినమంగమారిపేట కొండవాలు ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలను కూడా తొలగించాలని పలువురు డిమాండ్ చేశారు.

● పోలమాంబ ఆలయ ఈవోగా రాజగోపాల్‌రెడ్డి

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస పరిధి సంగివలస పోలమాంబ ఆలయ కార్యనిర్వహణాధికారిగా టి.రాజగోపాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ప్రసాద్ నగరానికి బదిలీపై వెళ్లారు.

● భీమిలి ఆబ్కారీ సీఐగా శ్రీనివాసరావు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి ఆబ్కారీ సీఐగా శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నగరంలోని ఎక్సయిజు డిపో నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేసిన రామకృష్ణ విజయవాడలోని రాష్ట్ర ఎక్సయిజు టాస్క్‌ఫోర్సు టీంకి బదిలీ అయ్యారు. ఎస్ఐలుగా వెంకటరాజు, అనిల్‌కుమార్ విధుల్లో చేరారు.

● భీమిలి ఈవోపీఆర్డీగా రమేశ్‌నాయుడు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి మండల పంచాయతీ విస్తరణాధికారిగా మజ్జి రమేశ్‌నాయుడు నియమితులయ్యారు. ఈయన పరవాడ మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడి ఈవోపీఆర్డీ అప్పలరాజు పెందుర్తి మండలానికి బదిలీపై వెళ్లారు. భీమిలి మండల పరిషత్తు సీనియరు అసిస్టెంట్‌గా సాయి వచ్చారు. ఇక్కడ పనిచేసిన నూకరాజుకు ఆనందపురం బదిలీ అయింది.

● వెలుగు ఏపీఎం బాధ్యతల స్వీకరణ

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: వెలుగు భీమిలి మండలం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరుగా గొర్లె నాగభూషణం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆనందపురం మండలం నుంచి ఈయన బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన బమ్మిడి రంగారావు పరవాడ మండలానికి బదిలీపై వెళ్లగా, విశాఖ వెలుగు కార్యాలయం నుంచి ఆదినారాయణ ఆనందపురం మండలానికి వచ్చారు. సబ్బవరం మండలం నుంచి వచ్చిన సాయిరమేశ్ పద్మనాభం మండల ఏపీఎంగా బాధ్యతలు చేపట్టారు.

విశాఖ తూర్పు

వరద బాధితులకు ఆర్థిక సాయం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో గత నెలలో సంభవించిన వరదల నేపథ్యంలో సర్వం కోల్పోయిన వారిని ఆదుకొనేందుకు తమవంతు బాధ్యతగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల ముందుకు వచ్చింది. అనకాపల్లి జిల్లా నుంచి శ్రీశిరిడీ సాయి విద్యా పరిషత్, శ్రీ శిర్డీసాయి న్యాయ కళాశాల రూ.25,000ల చెక్కును ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావుకు అందించారు. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సీడీసీ డీన్ ఆచార్య టి.వి.కృష్ణ, అసోసియేట్ డీన్ ఎ.ఆర్.ఎస్.హనుమాన్, ఆయా కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

–న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM
ఎంవీపీకాలనీ 80085 74768 మద్దిలపాలెం 99121 20229

★ సమస్య : ఎంవీపీకాలనీ సెక్టారు-11లోని శ్మశాన వీధిలో వీధి దీపాలు వెలగటం లేదు. – లక్ష్మీ

★ సమాధానం: పరిశీలించి పాడైన దీపాలను మారుస్తాం – విక్రాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్

★ సమస్య : లాసన్స్‌బేకాలనీ ప్రధాన రహదారిలో చెట్టుకొమ్మలు వేలాడుతున్నాయి.– సురేష్

★ సమాధానం : సిబ్బందిని నియమించి కొమ్మలను తొలగిస్తాం. – దామోదర్, ఉద్యానవన శాఖాధికారి

చెత్త పన్నుకు చెల్లు

"పన్నులు విధించటంలో గత ప్రభుత్వం ఏమి చేయాలో అన్ని చేసింది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరి నుంచి ఆదాయం రాబట్టేందుకు వివిధ రకాల పన్నుల భారం మోపింది. చెత్తపై కూడా పన్ను వేసింది. అయితే ప్రతీ నెలా చెత్త పన్ను సేకరించే విధానాన్ని ఇకపై రద్దు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ ప్రకటన చేయటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు."

– న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటనతో హర్షం


ఇళ్ల నుంచి చెత్త సేకరణ

జోన్-3 పరిధిలో నివాసాలు	83,017
నివాసాల నుంచి చెత్త పన్ను వసూలు లక్ష్యం	రూ. 70.69 లక్షలు (నెలకు)
జోన్-3 పరిధిలో వాణిజ్య సంస్థలు	6,129
వాణిజ్య సంస్థల నుంచి చెత్త పన్ను వసూలు లక్ష్యం	రూ. 19.64 లక్షలు (నెలకు)
జోన్-3కి కేటాయించిన క్లాప్ వాహనాలు	88

క్లాప్ వాహనాల నిర్వహణ పేరిట...

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇంటింటి చెత్త సేకరణ కోసం క్లాప్ వాహనాలను కొనుగోలు చేసి, వాటి నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఈ వాహనాలకు అయ్యే ఖర్చును స్థానిక సంస్థలు భరించాల్సి ఉన్నా, నిర్వహణ భారం కావటంతో ప్రజలను భాగస్వాముల్ని చేశారు. క్లాప్ వాహనాల నిర్వహణకు అయ్యే ఖర్చును ప్రజలపై భారం వేసినట్లుగా విమర్శలు వెల్లువెత్తాయి. జోన్-3కి 88 క్లాప్ వాహనాలను కేటాయించారు. ఆ వాహనాలతో సచివాలయ పరిధిలోని నివాసాలకు వెళ్లి ఇంటింటి చెత్త సేకరణ చేపట్టేవారు.

★ ఇంటింటి చెత్త సేకరణకు మురికివాడల్లోని నివాసాలకు రూ.60, మిగిలిన నివాసాలకు రూ.120 చొప్పున వసూలు చేయాలని 2022లో జీవీఎంసీ పాలక వర్గం నిర్ణయించింది. వైకాపాకు చెందిన కార్పొరేటర్లంతా ఇందుకు ఆమోదం తెలిపారు.

★ సచివాలయ కార్యదర్శులకు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఇంటింటి చెత్త సేకరణ పన్ను వసూలు చేసే బాధ్యత అప్పగించారు. దీంతో చెత్త పన్నును ముక్కుపిండి మరీ వసూలు చేసేవారు. సచివాలయ కార్యదర్శులతో పాటు వాలంటీర్లు కూడా వచ్చి చెత్తపన్ను చెల్లించకపోతే సంక్షేమ పథకాలను నిలిపివేస్తారంటూ బెదిరింపులకు సైతం పాల్పడేవారని సమాచారం.

★ వాణిజ్య సంస్థలకైతే మరీ భారం పడేది. ఇళ్లకు రూ.120 వరకు ఉంటే, వాణిజ్య అవసరాల సంస్థలకు ఈ భారం వేలల్లో ఉండేది.

★ జోన్-3 పరిధిలో నెలలో కేవలం 20 శాతం కన్నా పన్నులు వసూలు చేయలేకపోయేవారు. ప్రజల నుంచి తీవ్రంగా వ్యతిరేకత రావటంతో అత్యధికులు పన్నులు చెల్లించేందుకు నిరాకరించారు. గత జీవీఎంసీ ఎన్నికల్లో తెదేపా కూడా ఇదే అస్త్రంగా భావించి, తాము అధికారంలోకి వస్తే చెత్త పన్ను ఉండదంటూ విస్తృత ప్రచారం చేసింది. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా తాము అధికారంలోకి వస్తే చెత్తపన్నును రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లుగా ప్రకటన చేయటంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంచి నిర్ణయం



చెత్తపన్ను రద్దు చేయటం అనేది నిజంగా మంచి నిర్ణయం. ఎంత కష్టాలు కాదు... కట్టాలంటూ చాలా ఒత్తిడి చేసేవారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని రకాల పన్నులు వేసి మధ్యతరగతిని ఇబ్బందులకు గురిచేశారు. ఏడాదికి రూ. 1420 అంటే ఎక్కువే కదా. ఇకపై భారం తగ్గిందని ఆనందిస్తున్నాం. – క్రాంతి, గృహిణి, ఎంవీపీకాలనీ

బోధనలో నూతన విధానాలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : బోధనలో నూతన విధానాలను అవలంబిస్తూ ఆసక్తిదాయకంగా బోధన చేయాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావు అన్నారు. ఏయూ సెనేట్ మందిరంలో ఆర్ట్స్ కళాశాల పరిధిలోని గెస్ట్ ఫ్యాకల్టీతో ఆయన గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సహచరులతో, విభాగాధిపతులతో సమన్వయం చేసుకుంటూ వెళ్లాలన్నారు. ప్రస్తుతం అందిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ రుసుమును పెంపుదల చేసే దిశగా తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రతీ వ్యక్తి రెండు శాస్త్రాలలో లోతైన అవగాహన పెంచుకోవాలన్నారు. త్వరలో ఏయూలో డబుల్ డిగ్రీ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతీ వ్యక్తి టెక్నికల్ స్కిల్స్ కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే పర్యావరణ విద్యను బోధించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : పాఠశాల స్థాయిలోనే పర్యావరణ విద్యను బోధించాలని.. దీనివల్ల పర్యావరణ స్పృహ పెరుగుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు అన్నారు. వరల్డ్ నేచర్ డేని పురస్కరించుకొని ఏయూ విద్యా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృక్షాలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందనే వాస్తవాన్ని వారికి వివరించాలన్నారు. విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు, పర్యావరణాన్ని సంరక్షిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ అలీ, డాక్టర్ రాము, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మూర్తి, డాక్టర్ వినీల కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.


ఏయూ ప్రధాన గేటు వద్ద మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, తదితరులు

యోగాలో విజేతలకు అభినందన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన వివిధ యోగా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు గురువారం తన కార్యాలయంలో అభినందించారు. జాతీయ స్థాయి యోగాలో ఎం.నవీన్‌కుమార్ మూడో స్థానాన్ని, రాష్ట్రస్థాయిలో బి.యామిని ప్రథమ స్థానాన్ని, సీహెచ్ శిరీష ద్వితీయ స్థానాన్ని, బి.పవన్ మూడో స్థానాన్ని సాధించారు. జిల్లాస్థాయిలో వి.నరేంద్రబాబు ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వీసీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, యోగా విభాగాధిపతి ఆచార్య కె.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ఆచార్య శశిభూషణరావు

చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : చరవాణి లాక్కొని పరారైన సంఘటనలో పోలీసులు గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఏసీపీ వెంకటరావు ఎంవీపీ స్టేషన్ నేరవిభాగంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన నలుగురు యువకులు విశాఖలో శిక్షణ కోసం వచ్చారు. కృష్ణా కళాశాల దరి ఓ అపార్టుమెంట్లో నివాసముంటున్నారు. వీరిలో రాహుల్ అనే వ్యక్తి బుధవారం రాత్రి వాటర్ బాటిల్ కోసం వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు బైకుపై వచ్చి అడ్రస్ అడిగారు. తనకు తెలియదని చెప్పేలోపే సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాల ఆధారంగా కొన్ని గంటల్లోనే నిందితులు దాసరి సత్యకుమార్ (28), కరి అప్పన్న లక్ష్మణరావు (21), హేమంత్(29)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద సెల్‌ఫోన్‌తో పాటు వారు వినియోగించిన ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. నిందితులు ఆరిలోవకు చెందిన వారుగా గుర్తించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ వెంకటరావు, చిత్రంలో సి.ఐ కోరాడ రామారావు

సమాజంలో సమస్యల పరిష్కారానికి గాంధీ తత్వం మేలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : సమాజంలో ఎదురవుతున్న అనేక సమస్యలకు గాంధీ తత్వంతో పరిష్కారాలు చూపవచ్చని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఏయూ గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఏయూ న్యాయ కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏయూ మాజీ రెక్టార్ ఆచార్య ఎ.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. గాంధీజీ దేశ ప్రజలను ఐక్యం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించిన విధానం గురించి వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వి.బాలమోహన్ దాస్, గాంధీ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య కె.సీతామాణిక్యం, ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, న్యాయ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యానవనంలో అభివృద్ధి పనులకు భూమిపూజ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఉద్యానవనాలు సందర్శకులకు, కాలనీవాసులకు ఆహ్లాదం కలిగించేలా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. గురువారం ఉదయం ఎంవీపీకాలనీ సెక్టారు-4లోని ప్రశాంతి పార్కులో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. సుమారు రూ.15లక్షలతో ఉద్యానవనంలో మరమ్మతులు, పెయింటింగ్‌లు, ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సి.వి.పట్టాభిరామ్, జెడ్పీ శివప్రసాద్, నాయకులు నెక్కంటి సత్తిబాబు, కాళ్ల శంకర్, మద్దిల రాజశేఖర్, కాలనీ నివాసుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.


భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి, పట్టాభిరామ్ తదితరులు

పనిచేసేచోటే ప్రశాంతతకు కృషి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఈనెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మానసిక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు విశాఖ మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం 'పనిచేసే చోటే మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి' అన్న అంశంతో ముందుకెళ్తున్నామన్నారు. పనిచేసే చోట ప్రశాంత వాతావరణానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో వైజాగ్ మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులు ఎం.విజయలక్ష్మి, సెక్రటరీ డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ డి.విజయలక్ష్మి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రామిరెడ్డి

జపాన్ ఇన్ఫర్మేషన్ కేంద్రం సంచాలకులుగా చల్లా రామకృష్ణ



ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: జపాన్ ఇన్ఫర్మేషన్ అండ్ స్టడీ కేంద్రం డైరెక్టర్‌గా ఆచార్య చల్లా రామకృష్ణ నియమితులయ్యారు. ఫారిన్ లాంగ్వేజస్ విభాగం సమన్వయకర్తగానూ ఆయనను నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు నుంచి గురువారం స్వీకరించారు.

స్వచ్ఛతాహీ సేవలో జేఆర్.నగర్‌కు గుర్తింపు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : స్వచ్ఛతాహీ సేవ-2024 కార్యక్రమం ముగింపు వేడుకలో జేఆర్‌నగర్.కాలనీ నివాసుల సంక్షేమ సంఘానికి ప్రత్యేక ప్రశంసా జ్ఞాపికను జీవీఎంసీ అధికారులు అందజేశారు. కాలనీకి గత ఐదేళ్లగా జల సంరక్షణలో నాలుగు జాతీయ పురస్కారాలు లభించాయి. ఇంకుడుగుంతుల కార్యక్రమాన్ని నగరంలో విస్తరించటానికి జేఆర్.నగర్ తోడ్పాటు అందించింది. కమిటీ ప్రతినిధులు డాక్టర్ కేఎస్ఆర్.మూర్తి, కె.దేవేంద్రవర్మ, పెరుమాళ్ల రాజు, డి.గంగాధరం తదితరులు ప్రత్యేక ప్రశంసా జ్ఞాపికను అందజేసినందుకు జీవీఎంసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



కాలనీకి అందించిన జ్ఞాపిక

జగజ్జననికి జేజేలు..


విశాలాక్షినగర్‌లో విశేష అలంకారంలో విజయదుర్గమ్మ


నేతాజీనగర్‌లో బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయాలను విశేషంగా అలంకరించి, గురువారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించారు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద కమిటీ నిర్వాహకులు విశేష పూజలు జరిపారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ పాల్గొని పూజలు జరిపారు.

– న్యూస్‌టుడే, ఎం.వి.పి.కాలనీ, విశాలాక్షినగర్, మద్దిలపాలెం, ఆరిలోవ, పెదవాల్తేరు


22వ వార్డు మంగాపురంకాలనీ ఆటోస్టాండ్ వద్ద..


ఎంవీపీకాలనీ సెక్టార్-6లో అమ్మవారికి నృత్య ఆరాధన


అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం


రామ్‌నగర్‌లో అమ్మవారి ఊరేగింపు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఏపీఈపీడీసీఎల్ జోన్-1 డివిజన్ హెచ్.బి.కాలనీ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 4న పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయటం జరుగుతుందని ఈ.ఈ. సింహాచలంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్స్‌కాలనీ, సీతమ్మధార, ఏపీఎస్ఈబీకాలనీ, అంబేడ్కర్‌నగర్, వుడా అపార్టుమెంట్స్, ఎం.ఎం.టి.సి.కాలనీ ఏరియా, ఎ.ఎస్.ఎన్‌క్లేవ్, వైజాగ్ హైట్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్తు వినియోగదారులు తమ శాఖతో సహకరించాలని కోరారు.

చెత్త పన్ను రద్దుపై హర్షం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఇళ్ల నుంచి వసూలు చేస్తున్న చెత్త పన్నును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రకటనను వార్వా, నివాస్ సంస్థలు ఆహ్వానిస్తున్నాయని వార్వా ప్రధాన కార్యదర్శి బి.బి.గణేష్, నివాస్ ప్రధాన కార్యదర్శి నారాయణమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ప్రజల విజయమని పేర్కొన్నారు.

సచివాలయాలకు స్టేషనరీ అందజేత

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : జీవీఎంసీ పరిధి 15వ వార్డులోని సచివాలయానికి అవసరమైన స్టేషనరీని వార్డులోని తెదేపా నాయకులు పార్టీ తరపున అందజేశారు. గురువారం సాయంత్రం వార్డు నాయకులు బుగత సత్యనారాయణ నేతృత్వంలో సింహాద్రిపురం పార్టీ కార్యాలయంలో వీటిని అందజేశారు. నాయకులు ప్రకాశరావు, మళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


స్టేషనరీతో సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు

వ్యక్తిపై హత్యాయత్నం


పెదవాల్తేరు, న్యూస్‌టుడే : పెదవాల్తేరు కాగితాలవీధికి చెందిన దయాకర్ ఓ ఆహార సరఫరా సంస్థలో పనిచేస్తున్నాడు. విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో కేశవ అనే వ్యక్తి ఏయూ మైదానం సమీపంలో దయాకర్‌ను ఆపి కత్తిచూపించి డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారమివ్వగా.. సకాలంలో పోలీసులు అక్కడికి చేరుకొని కేశవను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

జూదరుల అరెస్టు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : గుట్టుగా జూదం ఆడుతున్న వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఎంవీపీకాలనీ పోలీసుస్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు జరిపారు. ఆ సమయంలో జూదం ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.13వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం ఎంవీపీ స్టేషన్‌కు అప్పగించారు.

ప్రభుత్వ భూములు, భవనాల పరిశీలన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వి.ఎం.ఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో చేపడుతున్న నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంస్థ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గురువారం కమిషనర్ విశ్వనాథన్ వేపగుంట దరి చీమలాపల్లిలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. పలు మార్పులు, చేర్పులు చేయాలని సూచించారు. భవనం త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో కలిసి మాడుగులలో అభివృద్ధికి అవకాశం ఉన్న భూములను పరిశీలించారు. ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శిల్ప, ప్రధాన ఇంజినీర్ భవానీశంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్ సింగ్ పాల్గొన్నారు.


భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథన్

ఏయూ తెలుగు ఆచార్యునికి పురస్కారం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగం అసోసియేట్ ఆచార్యులు డాక్టర్ బూసి వెంకటస్వామి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. గుంటూరుకు చెందిన దక్షిణ ప్రైవేటు లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్(ఎస్.పి.ఎల్.టి.ఒ) ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయనకు లేఖ అందింది. సాహిత్యం, విద్య, సామాజిక సేవా రంగాల్లో విశేష సహకారం అందించినందుకు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.


డాక్టర్ బూసి వెంకటస్వామి

కొత్తమ్మ తల్లి అమ్మవారి పండగ ముగింపు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : మత్స్యకార గ్రామమైన మూలపాలెంలో కొత్తమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం ముగింపు గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. అప్పుఘర్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, నాయకులు గొలగాని పోలారావు, అక్కరమాని వెంకటరావులతో పాటు మత్స్యకార గ్రామ పెద్దలు కారి రామారావు, మసేను, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

సురేష్ మృతి తీరని లోటు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : సత్యసాయి సేవాసంస్థల ద్వారా వందలాదిగా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన సత్యసాయి సేవాసంస్థల రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం పూర్వ సమన్వయకర్త బి.సురేష్(48) మృతిచెందారు. ఆయన అకాల మరణానికి సత్యసాయి సేవాసంస్థల పదాధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సురేష్ బ్రెయిన్ హేమరేజ్‌తో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన మృతి సేవాసంస్థలకు తీరని లోటని రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు పేర్కొన్నారు.


సురేష్ (పాత చిత్రం)

ప్రశాంతంగా ఉండేందుకు సమయం కేటాయించుకోవాలి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రశాంతంగా ఉండేందుకు అధిక సమయం మనం కేటాయించుకోవాలని ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం రోటరీ క్లబ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో 'ఆధ్యాత్మిక ఉత్సవం దేవీ వైభవం' అన్న అంశంపై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గరికపాటి నరసింహారావు కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. దుర్గాదేవి అనుగ్రహం ఎంతో మేలు చేస్తుందన్నారు. నేటి జీవన ప్రయాణంలో ఆధ్యాత్మిక చింతన అధికంగా ఉండాలని అన్నారు. రోటరీ క్లబ్ విశాఖపట్నం ప్రోగ్రాం ఛైర్మన్ జగన్‌మోహన్, ప్రెసిడెంట్ వినయ్‌గాంధీ, సెక్రటరీ మణిమాల, కోశాధికారి ఎం.కె.కుమార్ పాల్గొన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న గరికపాటి నరసింహారావు

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

రక్తదాన శిబిరం



రక్తదాతలకు ధ్రువీకరణపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

గురుద్వారా, న్యూస్‌టుడే: భాజపా అరకు పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త పరశురామరాజు జన్మదినం సందర్భంగా గురువారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువత పాల్గొని రక్తదానం చేశారు. రోటరీ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో 14వ వార్డు భాజపా అధ్యక్షుడు రాకేశ్, అజయ్, వెంకట్, నాయుడు, నాగరాజు, రవి,శంకర్, శ్రీధర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నిర్ణయంపై హర్షం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఇళ్ల నుంచి వసూలు చేసే చెత్త ఛార్జీలను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం హర్షణీయమని గ్రేటర్ విశాఖ రెసిడెంట్ కాలనీ అసోసియేషన్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పిట్టా నారాయణమూర్తి తెలిపారు. చెత్త సేకరణ ఛార్జీలు అన్యాయమని గతంలో ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు సమర్పించామని, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించినా ప్రయోజనం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుకాగానే రద్దు చర్యలు తీసుకోవడం శుభపరిణామమన్నారు. వాణిజ్య సంస్థల నుంచి కూడా చెత్త ఛార్జీలు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

జపాన్ ఇన్ఫర్మేషన్ కేంద్రం సంచాలకులుగా చల్లా రామకృష్ణ



ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: జపాన్ ఇన్ఫర్మేషన్ అండ్ స్టడీ కేంద్రం డైరెక్టర్‌గా ఆచార్య చల్లా రామకృష్ణ నియమితులయ్యారు. ఫారిన్ లాంగ్వేజస్ విభాగం సమన్వయకర్తగానూ ఆయనను నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు నుంచి గురువారం స్వీకరించారు.

చెత్త పన్ను రద్దుతో హర్షాతిరేకాలు

మాధవధార, న్యూస్‌టుడే

అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్నును రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారం గాంధీ జయంతి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో దిగువ, మధ్య తరగతి, అల్పాదాయ వర్గాల వారికి వెసులుబాటు లభించనుంది. వైకాపా ప్రభుత్వం వచ్చాక రెండు ఏళ్ల తర్వాత చెత్త పన్ను విధించింది. దీన్ని పన్ను అని పిలవకుండా యూజర్ ఛార్జీలుగా పేర్కొన్నారు.

క్లాప్ పేరుతో చెత్త సేకరణ వాహనాలు

క్లీన్ ఏపీ పేరుతో 2021 అక్టోబర్‌లో ఇళ్ల నుంచి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందు కోసం ఏజెన్సీల ద్వారా చెత్త తరలించేందుకు వాహనాలను సమకూర్చి, చోదకులను నియమించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఒక్కో వాహనానికి నెలకు దాదాపుగా రూ.36 వేల చొప్పున చెల్లించేవారు. ఉత్తర నియోజకవర్గంలో 17 వార్డుల్లో, వార్డుకు 5 వాహనాల చొప్పున 85 వాహనాలను ఏర్పాటు చేశారు. ఈ మొత్తం చెల్లించేందుకు ప్రజలపై భారం మోపారు. సచివాలయాల ద్వారా ప్రతి ఇంటి నుంచి ముక్కు పిండి చెత్త పన్ను వసూలు చేశారు.



వ్యర్థాలను వాహనంలో తరలిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు

ఉత్తరం నియోజకవర్గంలో ఇలా..

మొత్తం అసెస్‌మెంట్లు	: 42 వేలు (సుమారుగా)
నెలకు చెల్లించాల్సిన చెత్తపన్ను	: రూ.120
మురికివాడల్లో	: రూ.60
వాణిజ్య ప్రాంతాల్లో పన్ను	: రూ.300
ఏటా వసూలైన నగదు	: రూ.9.కోట్ల పైగా

పథకాలకు ముడిపెట్టి.. అదనంగా పన్ను విధింపు

ఇంటి పన్నులోనే పారిశుద్ధ్య పన్ను కలిసి ఉండేది. పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, కాలువల శుభ్రత, వీధి దీపాలు వంటి సేవలు అందిస్తున్నందున ఇంటి పన్ను చెల్లిస్తారు. దీన్ని సైతం వైకాపా ప్రభుత్వం విలువ ఆధారంగా మార్చేసి భారీగా పెంచింది. ఒకేసారి విధిస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని ఏటా 15 శాతం పెంచుతూ వచ్చింది. ఇలా భారీగా పెంచిన ఇంటి పన్ను వసూలు చేస్తూనే, మరో వైపు అదనంగా చెత్త పన్ను వసూలు చేశారు. ఎవరైనా చెల్లించకపోతే సంక్షేమ పథకాలు నిలిపేస్తారని భయపెట్టడంతో చేసేది లేక పన్నులు చెల్లించేవారు. తాజాగా చెత్త పన్ను వసూలు రద్దు చేయడంతో ప్రతి కుటుంబానికి ఏటా రూ.600 నుంచి రూ.1200 వరకు ప్రయోజనం కలగనుంది.

సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థుల కమిటీతో రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ప్రతినిధులు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : తాటిచెట్లపాలెం ప్రాంతంలోని విశ్వతేజ పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ఆధ్వర్యంలో 'ఇంటరాక్టివ్ క్లబ్ ఆఫ్ స్కూల్ స్టూడెంట్స్' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి ఆర్.పి.జి.ఎస్.రాజు సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి 8వ తరగతి విద్యార్థిని డి.లిఖితను ప్రెసిడెంట్‌గా, కార్యదర్శిగా కె.శరత్‌చంద్ర, కోశాధికారిగా వై.జనని సరము నియమించారు. ఈ క్లబ్‌కు ఆర్.పి.జి.ఎస్.రాజు రూ.5 వేల విరాళాన్ని అందజేశారు. ప్రిన్సిపాల్ ఐ.భాస్కరరావు, రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ప్రతినిధులు కె.వి.రమణ, కైలాస్ ఆగర్వాల్, డాక్టర్ ఎల్.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ సునీత, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాత ఐటీఐ నూతన కార్యవర్గం



నూతన కమిటీ ప్రతినిధులతో ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్ తదితరులు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాత ఐటీఐ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పి.వి.బాలాజీ, ఉపాధ్యక్షునిగా కె.సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా కె.జయలక్ష్మి, సంయుక్త కార్యదర్శిగా బి.సత్యనారాయణ, కోశాధికారిగా జి.శ్రీనివాసరావు, సభ్యులుగా ఐ.ఎ.వి.కుమార్, ఎ.లక్ష్మణరావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులను ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపల్ వై.ఉమామహేశ్వరరావులు అభినందించారు.

రోల్‌బాల్ క్రీడాకారులకు పతకాలు



స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న క్రీడాకారులు

మురళీనగర్, న్యూస్‌టుడే : సెక్టర్-8 వైశాఖి స్పోర్ట్స్‌పార్కులో గురువారం సాయంత్రం మహాత్మా మెమోరియల్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న 5వ పట్టణ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ పార్కులో క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సిసి కెమెరాల భద్రతను పరిశీలించారు. ఈ పోటీల్లో 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. పార్కు అధ్యక్షులు సనపల వరప్రసాద్, రాష్ట్ర రోల్‌బాల్ కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా రోల్‌బాల్ కార్యదర్శి తోట లలిత ప్రియ, కోచ్ పూసర్ల సంతోష్‌కుమార్, పార్కు కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జగజ్జననీ.. నమోస్తుతే

వేడుకగా దేవి నవరాత్రి, బ్రహ్మోత్సవాలు

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్షన్ దరి సాయిబాబా మందిరంలో దుర్గాదేవి నవరాత్రి, శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారం వేడుకగా ప్రారంభమయ్యాయి. ఉదయం వేదమంత్రాల నడుమ శ్రీవారికి క్షీరాభిషేకం, అమ్మవారికి కుంకుమపూజలు జరిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. సాయంత్రం స్వామిని రామావతారంలో, అమ్మవారిని బాలా త్రిపురసుందరిగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బండారు ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



రామావతారంలో శ్రీవారు



బాలాత్రిపురసుందరిగా అమ్మవారు



మురళీనగర్, న్యూస్‌టుడే : స్థానిక సీతారామాలయంలో కొలువైన ఉన్న శ్రీ లలితాదేవి అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొలిరోజు బాలత్రిపురసుందరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం జరిగిన సామూహిక కుంకుమార్చనలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని కొలిచారు.



అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: చిన్నూరు 80 అడుగుల రోడ్డులో మినీ వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం దుర్గాదేవి అమ్మవారి ప్రతిమను మండపంలో నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మాధవధార, న్యూస్‌టుడే: సీతన్నగార్డెన్స్‌లో వెలసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో గురువారం నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారిని బాల త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. సాయంత్రం అమ్మవారికి తీరు వీధి మహోత్సవం, దర్బార్ సేవ నిర్వహించారు.




మురళీనగర్, న్యూస్‌టుడే : 49వ వార్డు జైభారత్‌నగర్ బర్మాక్యాంప్ నూకాంబిక అమ్మవారి ఆలయంలో గురువారం ఉదయం విజయదుర్గాదేవి అమ్మవారి విగ్రహావిష్కరణ, అమ్మవారి కలశస్థాపన, అఖండ దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని బాల త్రిపురసుందరిగా అలంకరించారు.

మురళీనగర్, న్యూస్‌టుడే : తెన్నేటినగర్‌లో శ్రీ మహంకాళి ప్రసన్నదేవి యూత్‌కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి హోమం, కుంకుమార్చనలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల6న మహా అన్నదానం జరగనుందని సభ్యులు మదన్, సుధాకర్, వెంకట్రావు, మురళి తెలిపారు.



గురుద్వారా, న్యూస్‌టుడే: లక్కీ యూత్ సంఘం ఆధ్వర్యంలో గాంధీనగర్ ఏడుగుళ్ల ఆలయం దరి దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ఉదయం ప్రారంభించారు. అమ్మవారి భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి తొలిరోజు వేదమంత్రాలతో కలశ స్థాపన, పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు జరిపారు. నిర్వాహకులు బండారు గుప్తాజీ దంపతులు, సంఘం సభ్యులు దుర్గా, జగదీశ్, నూకేశ్, మురళీ, శంకరమూర్తి, రాజు, శ్రీనివాస్, రాజేశ్, పవన్, చిన్న, రామిరెడ్డిరాజు, తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం



కార్పొరేషన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో

వన్‌టౌన్ న్యూస్‌టుడే: కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఆలయ ఈఓ శోభారాణి తదితరులు





అల్లిపురం, న్యూస్‌టుడే: సాయిశ్రీ మేరుట్రస్ట్ సాయిదర్బార్ ప్రాంగణంలో..



అల్లిపురం, న్యూస్‌టుడే: స్వర్ణ కవచాలంకరణలో..



అల్లిపురం, న్యూస్‌టుడే: ఎర్నిమాంబ ఆలయ ఆవరణలో..



కార్పొరేషన్: డాబాగార్డెన్స్ రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో.

కంచరపాలెం, న్యూస్‌టుడే: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రెడ్డికంచరపాలెం సన్‌రైజ్ క్లబ్ వద్ద గల శ్రీదుర్గమాంబ అమ్మవారి ఆలయంలో గురువారం మహిళలు అమ్మవారికి కుంకుమపూజలు చేశారు. తొలి రోజు అమ్మవారిని శ్రీబాల త్రిపుర సుందరీదేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

విశాఖ ఉక్కును ప్రయివేటీకరించొద్దు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటును ప్రయివేటీకరించవద్దని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి కోరారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంటు పరిరక్షణ కోసం చేపట్టిన రిలే దీక్షల శిబిరంలో గురువారం ఐద్వా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కర్మాగారం ప్రయివేటీకరణ కాకుండా అడ్డుకోవాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దామోదరరావు, వెంకయ్య, అప్పారావు, ఎంఏ బేగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి

'ఎక్సైజ్ పాలసీలో మార్పులు అవసరం'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ఎక్సైజ్ పాలసీలో తగు మార్పులు చేయాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇ.ఎ.ఎస్.శర్మ సూచించారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన లేఖను మీడియాకు విడుదల చేశారు. ఎక్సైజ్ పాలసీకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీఓలో.. మద్యపానం కారణంగా ప్రజా ఆరోగ్యానికి, సమాజ సంక్షేమానికి కలిగే నష్టాల మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడతామని సూచించడాన్ని ఆయన స్వాగతించారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ ఆదాయంలో 2 నుంచి 3 శాతం వరకు అవగాహన కార్యక్రమాలకు ఖర్చు పెట్టే విధంగా నిబంధన ప్రవేశపెట్టాలన్నారు. గత కార్మికులకు 340 షాపులు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని, కల్లు గీత వృత్తిలో ఉన్న వారిని ఆదుకోవాలని పేర్కొన్నారు. రాజ్యాంగ అధికరణ 47 ప్రకారం మద్యపాన నిషేధాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

నగరాన్ని మరింత అభివృద్ధి చేయండి

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగరాన్ని నూతన ఆలోచనలతో మరింత అభివృద్ధి చేయాలని దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్.. కమిషనర్ సంపత్‌కుమార్‌ను కోరారు. గురువారం జనసేన కార్పొరేటర్లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం దక్కడం హర్షణీయమన్నారు. అదే స్ఫూర్తితో పారిశుద్ధ్యం మరింత మెరుగుపరచాలన్నారు. నీటి సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పాతనగరంలో మాస్టర్‌ప్లాన్ రహదారి, ఇతర అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. జనసేన నాయకులు ఉషాకిరణ్, సందీప్, శివప్రసాద్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, కార్పొరేటర్లు నాగరాజు, గోవిందరెడ్డి, ఉష, సూర్యకుమారి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ సంపత్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, చిత్రంలో కార్పొరేటర్లు

బోధనలో నూతన విధానాలు పాటించాలి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : బోధనలో నూతన విధానాలను అవలంబిస్తూ ఆసక్తిదాయకంగా బోధన చేయాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.శశిభూషణరావు అన్నారు. ఏయూ సెనేట్ మందిరంలో ఆర్ట్స్ కళాశాల పరిధిలోని గెస్ట్ ఫ్యాకల్టీతో ఆయన గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ సహచరులతో, విభాగాధిపతులతో సమన్వయం చేసుకుంటూ వెళ్లాలన్నారు. ప్రస్తుతం అందిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ రుసుమును పెంపుదల చేసే దిశగా తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రతీ వ్యక్తి రెండు శాస్త్రాలలో లోతైన అవగాహన పెంచుకోవాలన్నారు. త్వరలో ఏయూలో డబుల్ డిగ్రీ కోర్సులను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతీ వ్యక్తి టెక్నికల్ స్కిల్స్ కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు, ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావు

మద్యం దుకాణాల కేటాయింపుపై చర్చ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయింపు నిర్ణయంపై శెట్టిబలిజ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు గుత్తుల మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఓ హోటల్‌లో సంఘం సభ్యులు సమావేశమయ్యారు. ఏపీలో 3336 దుకాణాలు జనరల్ కేటగిరీలో ఉంచి, అదనంగా 10 శాతం దుకాణాలు పెంచి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పెంచిన 10 శాతం దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేయాలని కోరారు. కేటాయింపులకు సంబంధించి వాటిలో కొంత మంది సిండికేట్లు దక్కించుకోవాలని చూస్తున్నారని, అలా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం జిల్లా కార్యదర్శి జయరాం, గీత కార్మిక ఉపకులాల నాయకుడు శ్రీనివాస్, యాత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మేడిశెట్టి రమణ, దొమ్మేటి అప్పారావు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న గీత కార్మిక సంఘం ప్రతినిధులు

చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : చరవాణి లాక్కొని పరారైన సంఘటనలో పోలీసులు గంటల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఏసీపీ వెంకటరావు ఎంవీపీ స్టేషన్ నేరవిభాగంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన నలుగురు యువకులు విశాఖలో శిక్షణ కోసం వచ్చారు. కృష్ణా కళాశాల దరి ఓ అపార్టుమెంట్లో నివాసముంటున్నారు. వీరిలో రాహుల్ అనే వ్యక్తి బుధవారం రాత్రి వాటర్ బాటిల్ కోసం వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు బైకుపై వచ్చి అడ్రస్ అడిగారు. తనకు తెలియదని చెప్పేలోపే సెల్‌ఫోన్ లాక్కొని పరారయ్యారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ కెమెరాల ఆధారంగా కొన్ని గంటల్లోనే నిందితులు దాసరి సత్యకుమార్ (28), కరి అప్పన్న లక్ష్మణరావు (21), హేమంత్(29)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద సెల్‌ఫోన్‌తో పాటు వారు వినియోగించిన ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. నిందితులు ఆరిలోవకు చెందిన వారుగా గుర్తించారు.

ధ్యాన మందిరం వార్షికోత్సవానికి సన్నాహాలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే

రైల్వే న్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరం 30వ వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైంది. దసరా రోజున శనివారం భక్తుల తమ స్వహస్తాలతో బాబాకు పవిత్ర నదీ జలాలతో నేపాల్ నుంచి తెచ్చిన రుద్రాక్షలు, శిర్డీ నుంచి తీసుకొచ్చిన విభూదితో అభిషేకం చేయడం ఓ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అనంతరం వాటిని భక్తులకు ఉచితంగా అందజేస్తారు. ఇక్కడి బాబా విగ్రహం మిగతా ఆలయాల్లో కంటే నల్లరాతితో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ఉంటుంది. 1994లో దసరా రోజున ఈ ఆలయాన్ని ప్రారంభించినందున ప్రతిఏటా విజయదశమి నాడు వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తుంటారు. చిన్న ఆలయాన్ని పెద్ద మందిరంగా దాతల సహకారంతో ట్రస్టీలు నూకల శేషగిరిరావు, టి.రాంబాబు తదితరులు అభివృద్ధి చేశారు. ఇక్కడ 1994 నుంచి నేటి వరకు అఖండ ధుని వెలుగుతూనే ఉంటుంది.



నల్లరాతితో తీర్చిదిద్దిన సాయిబాబా ప్రతిమ, విద్యుత్తు అలంకరణలో ఆలయం

ఆలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలు

★ 2012 నుంచి ఆలయంలో ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం జరుగుతోంది. ఇప్పటి వరకు లక్షలాది మంది భక్తులు, పేదలకు అన్నదానం చేశారు. కరోనా సమయంలో ప్యాకెట్ల రూపంలో తయారు చేయించి అన్నదానం చేశారు.

★ ప్రతిరోజూ వేకువజాము 6 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు ఆలయం తెరిచి ఉంటుంది. గురువారం రాత్రి 10 గంటల వరకు ఉంటుంది. ★ గత ఆరేళ్లుగా ఆలయం ప్రాంగణంలో 15 సంవత్సరాల వయస్సు లోపు బాలికలకు నామమాత్రపు రుసుంతో కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇస్తున్నారు. ★ నెలలో రెండుసార్లు నేత్ర, దంత, ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరాలు, మూడు నెలలకోసారి రక్తదాన శిబిరాలు జరుగుతాయి. ఏటా పేద విద్యార్థులకు రాత పుస్తకాలు ఆలయంలో అందజేస్తుంటారు. ★ ఆలయంలో కమ్యూనిటీ రిఫ్రిజిరేటర్లు ఏర్పాటు చేసి గత సంవత్సరం కాలంగా అందులో భోజనం ప్యాకెట్లు ఉంచుతున్నారు. అత్యవసర సమయాల్లో, అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా ఆకలితో వెళితే.. అక్కడ భోజనం దొరుకుతుంది.

★ ప్రత్యేకంగా ఆలయంలో వెళ్లగానే ద్వారకామయి బాబా మాదిరిగా ప్రత్యేక మట్టితో తయారు చేసిన సాయిబాబా అక్కడే శునకంతో కూర్చున్నట్లు భక్తులను, చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

★ కొంతదూరంలో ఆలయం కన్పిస్తుండగా పెద్ద కుండలో వేడి అన్నం కలుపుతున్న సాయిబాబా భక్తులకు, ప్రయాణికులకు దర్శనం ఇచ్చే ప్రతిమ కన్పిస్తుంది.



ప్రత్యేక వేషధారణలో బాలలు

అలరించిన నృత్యవేడుక

గాజువాక, న్యూస్‌టుడే : దసరా సందర్భంగా 70వ వార్డు చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు గురువారం నృత్య రూపకాలతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు మాట్లాడుతూ... తెలుగు పండగలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు హేమ, శైలజ, రాణి, సునీత పాల్గొన్నారు.

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం


తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు చెక్కు అందజేస్తున్న దృశ్యం

వరద బాధితులకు ఆర్థికసాయం

గాజువాక, న్యూస్‌టుడే : విజయవాడ వరద బాధితులకు గాజువాక చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం సాయహస్తం అందజేయడానికి ముందుకొచ్చింది. యాజమాన్యం, విద్యార్థులు విరాళాల రూపంలో సేకరించిన రూ.1,11,111లను సీఎం సహాయ నిధి చెక్కు రూపంలో గురువారం గాజువాకలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అందజేశారు.

అడ్డగోలు అనుమతులు.. ట్రాఫిక్ కష్టాలు..!

–న్యూస్‌టుడే, ఎన్ఏడీకూడలి

పాదచారులకు నిర్దేశించిన నడకమార్గాల్లో చిరు దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నిబంధనలు పట్టించుకోకుండా... అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడంతో ఎక్కడికక్కడ దుకాణాలు వెలిశాయి.


ఎన్ఏడీకూడలి సమీపంలో...

నడకమార్గాల్లో దుకాణాల ఏర్పాటు

విశాఖ పశ్చిమం పరిధి కరాస నుంచి ఎన్ఏడీకూడలి బీఆర్టీఎస్ రోడ్డు, గోపాలపట్నం పెట్రోల్‌బంకు కూడలి నుంచి ప్రహ్లాదపురం వెళ్లే మార్గాలు నిత్యం రద్దీగా ఉంటాయి. ఆయా రహదారులను ఆనుకుని ఉన్న కాలిబాటలపై దుకాణాలు అడ్డుగా ఉన్నాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పలువురు ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో అధికారులు నగర పరిధిలో పలుచోట్ల దుకాణాలకు అనుమతులు ఇచ్చేశారు.

ఇదీ పరిస్థితి..!

★ ఎన్ఏడీకూడలి, గోపాలపట్నంలో ఏర్పాటు చేసిన దుకాణాలతో తరచూ ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతుంది. కొనుగోలుదారులు తమ ద్విచక్ర వాహనాలు, కార్లను రోడ్డుపై నిలిపేస్తున్నారు. అలాగే కాలిబాటలపై కొనుగోలుదారులు కాసేపు సేద తీరేందుకు కుర్చీలు వేయడంతో... ఆయా పరిసరాలు ఇరుకుగా మారుతున్నాయి. దీంతో నడిచి వెళ్లే వారికి అవస్థలు తప్పడం లేదు.


గోపాలపట్నం- ప్రహ్లాదపురం మార్గంలో..

★ దుకాణం ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని బట్టి రూ.3 వేలు నుంచి రూ.5 వేలు వరకు అధికారులు ప్రతి నెలా అద్దె వసూలు చేస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో దుకాణాలను అద్దెకు ఇవ్వడంపై క్షేత్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

★ నడక మార్గాలపై తోపుడుబళ్లు, చిరు దుకాణాలు ఏర్పాటు చేస్తే... వాటిపై చర్యలు తీసుకునే పట్టణ ప్రణాళిక అధికారులు ఈ దుకాణాలపై కన్నెత్తి చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సేంద్రియ ఎరువులే మేలు

కరాస: వ్యవసాయంలో సేంద్రియ ఎరువులు వినియోగిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మాణిక్యాంబిక అన్నారు. గురువారం 89వ వార్డు పరిధిలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వార్డు కార్పొరేటర్ రమేష్, వ్యవసాయశాఖ అధికారులు నవీన్, జ్ఞానమణి పాల్గొన్నారు.



దారి మళ్లించే సూచిక... చూసి వెళ్లు చోదకా..!

డాక్‌యార్డు సమీప సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనకు మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో... నగరంలోని కాన్వెంట్ కూడలి నుంచి పారిశ్రామిక ప్రాంతం వైపు వచ్చే వాహనాలను పోర్టు వంతెన మీదుగా మారుతీకూడలి వైపు మళ్లించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వంతెన వై జంక్షన్ వద్ద పోలీసుల అవుట్ పోస్ట్ అందుబాటులోకి తీసుకొచ్చి.. వాహన చోదకులకు ఆదేశాలిచ్చేలా సిబ్బందిని నియమించారు. గురువారం సాయంత్రం ప్రత్యామ్నాయ మార్గంలో వాహనాలు ప్రయాణిస్తున్న దృశ్యమిది.

–న్యూస్‌టుడే, మల్కాపురం

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య : పాతగాజువాక పంతులుగారి మేడ వద్ద ఎంజీ 33ఎ4-6 స్తంభంపై వీధి దీపం నెలల తరబడి వెలగడం లేదు. కొత్తగాజువాక నుంచి కాకతీయ కూడలికి వెళ్లే రాజీవ్ మార్గ్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

–తేజేశ్వరరావు, పంతులుగారి మేడ
–గోవింద్, కొత్త గాజువాక

సమాధానం : మరమ్మతులకు గురైన ఎల్ఈడీ దీపాలను బాగు చేయిస్తాం.

–శివ, వీధి దీపాల నిర్వాహకుడు

?: పెదగంట్యాడ బాలచెరువు శివాలయం రోడ్డులోని కాలువలు పూడికతో నిండిపోయి అధ్వానంగా ఉన్నాయి.

–అప్పలరాజు, బాలచెరువు

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రత పనులు చేయిస్తాం. –డాక్టర్ కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్


గాజువాక ఎల్వీనగర్‌లో..


డ్రైవర్స్‌కాలనీలో..


కణితిరోడ్డు వంటిల్లు కూడలిలో


ఉక్కు త్రిశక్తి ఆలయంలో..


మారుతీనగర్‌లో..


సాగరగిరి కొండపై..


65వ వార్డు బీసీరోడ్డులో..


కూర్మన్నపాలెంలో..

జగజ్జననీ.. మనసాస్మరామీ..!

విశాఖ పశ్చిమం, గాజువాకలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు


సనత్‌నగర్‌లో..

–న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ, సింధియా, గోపాలపట్నం, కూర్మన్నపాలెం, ఉక్కునగరం, అగనంపూడి, అక్కిరెడ్డిపాలెం, కరాస, మల్కాపురం

గాజువాక, విశాఖ పశ్చిమం నియోజకవర్గాల పరిధిలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

★ గాజువాక సమీప ఎల్వీనగర్, డ్రైవర్స్‌కాలనీ, వాంబేకాలనీ, బీసీరోడ్డు, కణితిరోడ్డు, సనత్‌నగర్ పెదగంట్యాడ పరిసరాల్లో మండపాలు సిద్ధం చేసి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. నాయకులు కరణంరెడ్డి నర్సింగరావు, తిప్పల వంశీరెడ్డి, నితీశ్‌రెడ్డి, గోమడ వాసు, దొడ్డి రమణ అమ్మవార్లను దర్శించుకున్నారు.


వాంబేకాలనీలో...

★ కూర్మన్నపాలెం కుంచుమాంబ ఆలయంలో కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, 87వ వార్డులో వైకాపా నాయకుడు కోమటి శ్రీనివాసరావు పూజలు చేశారు. ఉక్కునగరం త్రిశక్తి ఆలయంలో మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు.

★ ఐఎన్ఎస్ ఏకశిల గేటు వద్ద ఉన్న విజయదుర్గ ఆలయంలో అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 58వ వార్డు తెదేపా అధ్యక్షులు శ్రీనివాసరావు, గాజువాక ఆర్టీసీ డిపో యూనియన్ నాయకుడు శంకరరావు దర్శించుకున్నారు.

★ షిప్‌యార్డు సమీప సాగరగిరి దుర్గాదేవి ఆలయాన్ని, 63వ వార్డు పరిధి మండపాలను ఎమ్మెల్యే గణబాబు సందర్శించారు. కార్పొరేటర్ గల్లా చిన్నా, నాయకులు కృష్ణ, నర్సింగరావు పాల్గొన్నారు.

★ పాత గోపాలపట్నంలో జువ్వాలమ్మ యూత్ కమిటీ, 62వ వార్డు అంబేడ్కర్‌కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, కణితి గవర వీధిలో శ్రీదుర్గా గౌరీ యూత్, కణితి యాదవ వీధిలో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం, ఈ-సేవ మైదానంలో శ్రీదుర్గా యూత్, కణితి యాత వీధిలో శ్రీ రథాలమ్మ శెట్టిబలిజ యూత్, కణితి రజకుల వీధిలో శ్రీ రథాలమ్మ ఆర్‌జేఎస్ఎస్ యూత్, లక్ష్మీపురం కాలనీలో రమాదేవి మహిళా సంఘం, శ్రీదుర్గా యూత్, బొట్టవానిపాలెంలో శ్రీదుర్గా యూత్, పాత వెల్లపూడిలో శ్రీదుర్గా గౌరీ యూత్ ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేశారు.


పెదమడకలో...


అగనంపూడిలో..

★ జీవీఎంసీ 68, 69 వార్డుల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాలకు కార్పొరేటర్లు కాకి గోవిందరెడ్డి, గుడివాడ అనూష పల్లా శ్రీనివాస్ పూజలు చేశారు. ★ అగనంపూడి పరిధి భవానీ భక్తులకు తొమ్మిది రోజుల పాటు అన్నదానం చేసేందుకు పెదమడక కాలనీకి చెందిన దాత కరణం అప్పారావు, లక్ష్మీ దంపతులు ముందుకొచ్చారు. ★ అగనంపూడి కూడలి శ్రీ దుర్గమాంబ, పెదమడక కాలనీ శ్రీ మాతా దుర్గాభవానీ ఆలయాల్లోనూ పూజలు చేశారు.


అప్పన్నకాలనీలో..


గాజువాకలో..


గాజువాక డిపో సమీప విజయదుర్గా ఆలయంలో


నాతయ్యపాలెంలో...

సంక్షిప్త సమాచారం..

● **అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 90వ వార్డులో రూ.19 లక్షలతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు గురువారం కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సీతారామరాజునగర్ శివాలయం సమీప కాలువ నిర్మాణానికి నిధులు వినియోగిస్తామని ప్రజా పనుల విభాగం ఏఈ వెంకటలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో వర్క్ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, తెదేపా నాయకులు ప్రసాద్, అజయ్, మోహన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● **కనీస సౌకర్యాలకు ప్రాధాన్యం**

గాజువాక, న్యూస్‌టుడే : జీవీఎంసీ 65వ వార్డు కాలనీల్లో కనీస సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ బొడ్డు నర్సింహపాత్రుడు అన్నారు. గురువారం భానోజీతోటలో రూ.39 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వార్డు నాయకులు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

● **'ఉక్కు కార్మికులకు తీవ్ర నష్టం'**

ఉక్కునగరం(స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లో పని చేస్తూ, ఉక్కు యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరి కార్మికులకు, కర్మాగారానికి తీరని నష్టం కలుగజేస్తుందని టీఎన్‌టీయూసీ నాయకులు బొడ్డు పైడిరాజు, సిటూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి అన్నారు. కూర్మన్నపాలెం కూడలిలో కొనసాగుతున్న దీక్షలు గురువారం 1330వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు శిబిరానికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఉక్కు కర్మాగారాన్ని సెయిల్‌లో విలీనం చేసే వరకు కార్మికుల పోరు ఆగదన్నారు. కార్మికులు కె.గంగాధర్, నీలకంఠం, వి.ప్రసాద్, ఆర్.వెంకటరావు పాల్గొన్నారు.

● **ఉక్కును ప్రైవేటీకరించొద్దు : ఐద్వా**

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు చేపట్టిన రిలే దీక్షల శిబిరంలో గురువారం ఐద్వా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ముందుకొచ్చి ప్రైవేటీకరణను అడ్డుకోవాలన్నారు.

ఉక్కులో బతుకమ్మ సంబరాలు

ఉక్కునగరం(స్టీల్‌సెక్టార్-8), న్యూస్‌టుడే : ఉక్కునగరంలో నివాసం ఉండే తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సెక్టారు-8లోని మహాత్మా గాంధీ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. దసరాను పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఉక్కు జీఎంలు ఎన్.కుమారస్వామి, ఎస్.వీరేశం, సభ్యులు బి.వెంకటేశ్వర్లు, ఎన్.నర్సింగరావు, మల్లేశం, వేణుగోపాల్ పాల్గొన్నారు.


వేడుకలో పాల్గొన్న తెలంగాణ ఉద్యోగుల కుటుంబాలు


అవగాహన ర్యాలీలో యాక్సిప్ట్ సిబ్బంది

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఆరోగ్యంపై శ్రద్ధ చూపితే ప్రాణాంతక వ్యాధులు దరి చేరవని యాక్సిప్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ బి.అనిల్‌కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, యాక్సిప్ట్ సీసీ సంస్థ ఆధ్వర్యంలో గాజువాక, బీసీరోడ్డు, కోరమండల్ గేటు వద్ద 'మీకు తెలుసా' పేరుతో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస కార్మికులు హెచ్ఐవీ, ఎయిడ్స్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది కోదండ, ప్రసాద్, లత, గీత, భాస్కర్, మోహన్, విజయ్ పాల్గొన్నారు.

సేవలు మరువలేనివి

ఉక్కునగరం (కూర్మన్నపాలెం), న్యూస్‌టుడే : గాజువాక మున్సిపల్ మాజీ ఛైర్మన్ వి.వి.ఎస్.ఎం.రాజా సేవలు మరువలేనివని గాజువాక ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. గురువారం అగనంపూడి సమీప శివాజీనగర్‌లో రాజా సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, సీతారామరాజు, నిశాంత్ వర్మ, సుబ్బరాజు, ప్రసాదరెడ్డి, సతీష్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.


రాజాకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కరాస, న్యూస్‌టుడే : ప్రజాభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉపమేయర్ జియ్యాని శ్రీధర్ సూచించారు. గురువారం ఆయన జీవీఎంసీ అధికారులతో కలిసి 52వ వార్డులో పర్యటించారు. స్థానిక గ్రీన్ బెల్ట్, సంజీవయ్యనగర్, అపర్ణ అపార్ట్‌మెంట్, రజకకాలనీ, శాంతినగర్, పాత కరాస, వుడాలేఅవుట్ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. జీవీఎంసీ ఏఈ ఉషారాణి, ఉద్యానవన శాఖ ఏఈ అర్చన, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


పార్కులో పనులపై ఆరా తీస్తున్న ఉపమేయర్ శ్రీధర్

సిబ్బందికి సత్కారం

గాజువాక, న్యూస్‌టుడే : గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా, మదర్ థెరిసా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాజువాకలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సేవలు అందించిన స్వచ్ఛంద సేవకులు, రక్తదాతలను గురువారం సత్కరించి, జ్ఞాపికలు అందించారు. సంస్థ అధ్యక్షుడు జాగరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి గురువారం మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వివరాలు.. మల్కాపురంలో కుటుంబంతో కలిసి నివాసం ఉండే పి.సన్యాసిరావు(52) మాంసం దుకాణంలో పని చేస్తుండేవారు. ఉదయం విశాఖ్ రిఫైనరీ ప్రహరీ పక్క నడకమార్గంపై ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఉన్నాడు. స్థానికుల గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఎస్.విద్యాసాగర్ దర్యాప్తు చేస్తున్నారు.

● స్వచ్ఛత ఇదేనా...?

హిందుస్థాన్ షిప్‌యార్డుకాలనీలో స్వచ్ఛతకు తూట్లు పడుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాలనీలో ఇటీవల కొన్ని నిర్మాణాలు చేపట్టడంతో అక్కడ పోగైన వ్యర్థాలు తీసుకొచ్చి స్థానిక బాబా మందిరం ముందున్న ఖాళీ ప్రదేశంలో పోశారు. ఆయా పరిసరాలు డంపింగ్ యార్డుగా మారడంతో, విష పురుగులు సంచరిస్తున్నాయని స్థానిక దుకాణదారులు, ఆలయానికి వచ్చే భక్తులు గగ్గోలు పెడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే వ్యర్థాలు తరలించాలని పలువురు కోరుతున్నారు.


షిప్‌యార్డుకాలనీలో....

–న్యూస్‌టుడే, షిప్‌యార్డుకాలనీ(మల్కాపురం)

గోతులు.. జనం బెంబేలు..!

అగనంపూడి నుంచి దువ్వాడ రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారి మొత్తం గోతులతో అధ్వానంగా తయారైంది. మార్గమధ్యలో తలారివానిపాలెం కూడలి వద్ద రోడ్డు కోతకు గురవడంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. రాత్రి సమయంలో పలువురు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



–న్యూస్‌టుడే, అగనంపూడి

గాజువాక సినిమాలు

కన్య, శ్రీకన్య అరుణ (పెదగంట్యాడ): అన్నపూర్ణ (కూర్మన్నపాలెం): **దేవర**
హెవెన్: **దక్షిణ,**
మోహినీ 70ఎంఎం: **కలి**
మోహినీ-35 : **మత్తు వదలరా-2**
లక్ష్మీకాంత్: **శ్వాగ్,** లక్ష్మి: **సత్యం సుందరం**
విశేష్: **రామ్‌నగర్ బన్నీ**

గోపాలపట్నంలో..:
నరసింహా: సత్యం సుందరం
శ్రీనరసింహా: **దక్షిణ,** సుకన్య: **దేవర**
సౌజన్య: **శ్వాగ్,** మౌర్య : **కలి**

ఎస్బీఎల్‌లో..: స్క్రీన్-2 : **శ్వాగ్**
స్క్రీన్-3 : **సత్యం సుందరం,**
స్క్రీన్-4: **దేవర,** స్క్రీన్-1: **దక్షిణ**

నైపుణ్య శిక్షణపై అవగాహన

అక్కిరెడ్డిపాలెం, గాజువాక, న్యూస్‌టుడే : వృత్తి విద్యలో విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయ ప్రశాంతి సూచించారు. పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులకు సమగ్ర శిక్ష నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెచ్ఎం మాట్లాడుతూ... వృత్తి శిక్షణపై ఆసక్తి పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ఒకేషనల్ సమన్వయకర్త సుధాకర్, శిక్షకురాలు కందుల భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


సాహితీని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్, తదితరులు

ఉక్కునగరం(కూర్మన్నపాలెం), న్యూస్‌టుడే : దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని కె.సాహితీ అంతర్జాతీయ ఈత పోటీల్లో పాల్గొని, మూడు బంగారు పతకాలు సాధించిందని ప్రిన్సిపల్ సుధాకర్ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాహితీని పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఆచార్యులు వి.మధుసూదనరావు, పి.ఎస్.రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక, న్యూస్‌టుడే : గతనెల 25 నుంచి 29 వరకు హరియాణాలో జరిగిన 43వ సబ్ జూనియర్ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గాజువాక శ్రీకృష్ణ జూనియర్ కళాశాల సీఈసీ విద్యార్థి ఆర్.తులసీ పైడయ్యానాయుడు ప్రథమ బహుమతి సాధించాడు. గురువారం నాయుడుని కళాశాల కార్యదర్శి టి.ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ బి.ప్రసాదరావు అభినందించారు.


నాయుడును అభినందిస్తున్న ఉమామహేశ్వరరావు

మెరుగైన ఇసుక సరఫరాకు డిమాండ్

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఇసుక సరఫరాను సులభతరం చేసి, భవన నిర్మాణరంగ కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని సీపీఎం మల్కాపురం జోన్ నాయకుడు ఆర్.లక్ష్మణమూర్తి అన్నారు. గురువారం 59వ వార్డు నెహ్రూనగర్ లేబర్ జంక్షన్‌లో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని కోరుతూ 4న ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు భవన నిర్మాణ కార్మికులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తొలుత హనుమాన్‌నగర్ నుంచి నెహ్రూనగర్ వరకు పార్టీ కార్యకర్తలు, భవన కార్మికులు పాదయాత్ర నిర్వహించారు. కార్యకర్తలు బి.శ్రీను, డి.రాజేష్, ఎస్కే సుభాని, రాజారావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్‌లో నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 62వ వార్డు గుడివాడఅప్పన్నకాలనీలో భవన నిర్మాణ కార్మికులు నిర్వహించిన నిరసనలో మల్కాపురం జోన్ సీపీఎం కార్యదర్శి పి.పైడిరాజు, ఎం.జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు.